www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 28   శుక్రవారం, జూన్ 12, 2026 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## ఈ రాత్రికే భీకర దాడులు తప్పవు

### - మరోమారు ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు



**వాషింగ్టన్,జూన్ 11 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరా న్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఈరోజు రాత్రి ఇరాన్‌పై చాలా తీవ్రంగా దాడి చేస్తాం' అని తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. ట్రంప్ ప్రకటన పశ్చిమాసియా దేశా లలో ఉద్రిక్తతలను మరింత పెంచింది. కేవలం సైనిక చర్యలకే పరిమితం మిగతా2లో...

## మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

### - మీనాక్షినటరాజన్ పై తెలంగాణలో ఎక్కడా కేసు లేదు
### - టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**న్యూఢిల్లీ,జూన్ 11 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాం లో దేశంలో సామాన్యుడికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో బతుకుడే కష్టంగా మారిందన్నారు. మిగతా2లో...



## సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

### దొంగ ఓట్లు తొలగిస్తే భయపడాలా..?
### విపక్షాల తీరుపై మండిపడ్డ బిజెపి నేత రామచంద్రరావు

**సిద్దిపేట,జూన్ 11 :** సర్ ప్రక్రియపై బురదజల్లడమే పనిగా ప్రతిపక్షాలు పెట్టుకున్నామయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. ఎందుకంత భయమో చెప్పాలన్నారు. దొంగోట్లను తొలగించడం ఎన్నిక లసంఘం విధి అన్నారు. గతంలో ఎస్ఐఆర్ నిర్వహించినప్పుడు భాజపా మద్దతిచ్చిందని, ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు భాజపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని రామచందర్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా మిగతా2లో...

## దేశాభివృద్ధికి విద్య, వైద్యమే
# బలమైన పునాది

- విద్య,వైద్యంతోనే వికసిత్ భారత్-2047 లక్ష్యం సాధ్యం
- వెనకబాటు నిర్మూలనకే యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణం
- సామాజిక వెనకబాటుకు విద్యలేమి కారణంగా తేలింది
- తెలంగాణ అభివృద్ధి నమూనాపై ప్రత్యేకంగా ప్రస్తావన
- నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ ప్రసంగం
- తెలంణాకు ఐఐఎం అసవరాన్ని గుర్తించాలని వినతి
- ప్రధాని మోడీతో ప్రత్యేక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ



**న్యూఢిల్లీ,జూన్ 11 :** దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్–2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. మిగతా2లో...



## ఏపిలో నేటినుంచి
# బడిగంటలు

### - రెండు నెలల విరామం తరవాత తెరుచుకుంటున్న స్కూళ్లు

**అమరావతి,జూన్ 11 :** ఆంధ్రప్రదేశ్‌లో బడిగంటకు వేళాయింది. దాదాపు రెండు నెలల విరామం తర్వాత స్కూళు తెరుచుకోబోతున్నాయి. శుక్రవారం నుంచి స్కూళ్లు పున:ప్రారంభం అవుతున్నాయని విద్యాశాఖ తెలిపింది. ఈ మేరకు ఏడాది క్యాలెండర్‌ను విడుదల చేసింది. 229 పని దినాలు, 87 రోజులు సెలవు దినాలుగా ప్రకటించింది. పరీక్షల షెడ్యూల్‌ను సైతం విద్యాశాఖ విడుదల చేసింది. రెండు నెలల పాటు చిన్నారులు మిగతా2లో...

## ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత

### - ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ
### - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ



**హైదరాబాద్,జూన్ 11 :** ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. గురువారం జలసౌధలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.సీతమ్మసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో మిగతా2లో...



## ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

### - భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు
### - మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**సిద్దిపేట,జూన్ 11 :** రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధికి మిగతా2లో...

## ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దు చేస్తాం

### అక్కడి భూములు ఫార్మా కోసం సేకరించాం: మాజీమంత్రి హరీష్ రావు ఘాటు విమర్శలు



**హైదరాబాద్,జూన్ 11 :** ఫ్యూచర్ సిటీని వందకు వంద శాతం బీఆర్ఎస్ రద్దు చేస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వాకం వల్ల రూ.70వేల కోట్ల ఫార్మా పెట్టుబడులు పోయాయన్నారు. ఫార్మా సిటీ రద్దు చేసి భూములు వెనక్కి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. భూములు ఫార్మాకు కాకుండా మార్పులు చేస్తే చట్టం అంగీకరించదన్నారు. ఫార్మాసిటీ కోసం తాను కూడా 17 ఎకరాల భూమి ఇచ్చాను. ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడితే ఊరుకుంటామా అని అన్నారు. ఇప్పటికే పలువురు రైతులు ఈ భూములపై కేసులు వేశారు. జర్నలిస్టులపై ప్రేమ ఉంటే వివాదాలు లేని భూములు ఇవ్వొచ్చు కదా అన్నారు. . ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చినా మేం వ్యతిరేకించం. మిగతా2లో...

## రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు మంగళం

### ధాన్యం సేకరణలో తీవ్ర నిర్లక్ష్యంగా ప్రభుత్వం
### తరుగు, రవాణా పేరుతో రైతుల నుంచి 1200 కోట్లు దోపిడీ
### రైతు పక్షాన తెలంగాణ రక్షణ సేన పోరాటం
### నల్లగొండలో రైతు రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత



**నల్గొండ,జూన్ 11 :** తరుగు, రవాణా పేరుతో రైతుల వద్ద నుంచి రూ.1200 కోట్లు కప్పం కట్టించుకున్న సిగ్గు లేని ప్రభుత్వం ఇదంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నల్గొండలో రైతు సమస్యలపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్ ఎత్తివేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయశాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. మట్టి తల్లిని అలుసుగా చూస్తూ వ్యవసాయాన్ని కర్మకు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చని స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న సౌకర్యాలు రైతులకు కూడా ఇవ్వాలని ప్రభుత్వానికి మిగతా2లో...

## అద్దె భవనాలకు ఇక స్వస్తి

### ● ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ● ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం ● మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**హైదరాబాద్,జూన్ 11** రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మిగతా2లో...

# ఈ రాత్రికే భీకర దాడులు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

కాకుండా, ఇరాన్‌కు అత్యంత కీలకమైన చమురు, సహజవాయు మౌలిక వసతులపై కూడా నియంత్రణ సాధించే దిశగా అడుగులు వేయనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌కు ప్రధాన చమురు ఎగుమతి కేంద్రంగా ఉన్న ఖర్గ్ ద్వీపం సహా పలు చమురు మౌలిక వసతులను నియంత్రణలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. గతంలో వెనెజువెలాపై అనుసరించిన వ్యూహంతోనే ఇరాన్‌ను నియంత్రణలోకి తీసుకుంటామన్నారు. ఇరాన్ నౌకాదళం, వాయుసేన, రాడార్, క్షిపణి నిరోధక వ్యవస్థలతో పాటు రక్షణ రంగానికి చెందిన అన్ని వ్యవస్థలు ఇప్పటికే నాశనమయ్యాయి. సమీప భవిష్యత్తులో ఖర్గ్ ద్వీపాన్ని, ఇతర చమురు కేంద్రాలను స్వాధీనం చేసుకుని ఆయా మార్కెట్లపై నియంత్రణ సాధిస్తాం. వెనెజువెలాలో చేసిన మాదిరిగానే ఇరాన్‌లో కూడా మా ప్రణాళిక ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

# ఎపిలో నేటినుంచి బడిగంటలు

(మొదటి పేజీ తరువాయి)

ఆటాపాటలతో ఎంజాయ్ చేశారు. కుటుంబ సభ్యులతో సరదాగా గడిపారు. ఇప్పుడు మళ్లీ బ్యాగ్‌లు భుజాన వేసుకుని.. పుస్తకాలతో కుస్తీ పట్టే సమయం దగ్గర పడింది. నేటితో వేసవి సెలవులు ముగియడంతో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ బడి బాట పట్టనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. విద్యాశాఖ రూపొందించిన షెడ్యూల్ ప్రకారం.. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 229 పని దినాలు ఉండగా, 87 రోజులు సెలవులు కేటాయించారు. విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు పాఠ్యాంశాల పూర్తి, పరీక్షల నిర్వహణకు అనుగుణంగా ఈ క్యాలెండర్‌ను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో దసరా, సంక్రాంతి, క్రిస్మస్ తదితర ప్రధాన పండుగల సందర్భంగా సెలవులను ప్రకటించారు. అలాగే ప్రభుత్వ సెలవులు, ఆదివారాలు కలిపి మొత్తం 87 రోజుల విరామం లభించనుంది.అంతేకాకుండా విద్యాశాఖ వార్షిక పరీక్షలు, త్రైమాసిక, అర్ధవార్షిక పరీక్షల షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, సమయపాలన పాటించడం లక్ష్యంగా పరీక్షల తేదీలను ముందుగానే ప్రకటించినట్లు పేర్కొంది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకునే అవకాశం లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పాఠ్యపుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాలలకు హాజరై విద్యలో మరింత రాణించాలని విద్యాశాఖ ఆకాంక్షించింది.

# సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

(మొదటి పేజీ తరువాయి)

కుకునూర్‌పల్లి మాత్‌పల్లిలో నిర్వహిస్తున్న భాజపా జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో రామచందర్‌రావు పాల్గొని మాట్లాడారు. కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఎస్‌ఐఆర్ పక్రియ కొనసాగుతోందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రాంతంలోనే ఓటు వినియోగించేందుకు వీలు కల్పించడమే ఎస్‌ఐఆర్ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుండటంతో ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులు, విద్యార్థులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాలను మోసం చేశాయని ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసమే ఎస్‌ఐఆర్ పక్రియను నిర్వహిస్తున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని సూచించారు. ఎస్‌ఐఆర్ అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.

# మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

(మొదటి పేజీ తరువాయి)

నిత్యావసర ధరలు పెరుగుతూ పోతున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసరాల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ధ్వజమెత్తారు. గృహిణులను ఇబ్బంది పెట్టేలా ఎల్పీజీ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ వేదికగా మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై ఏఐసీసీ సమావేశంలో చర్చించామని మహేశ్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మీనాక్షి నటరాజన్‌పై కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకంగా మహిళా అని కూడా చూడకుండా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ఆగ్రహించారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు.. దేశ చరిత్రలో ఇలా ఎప్పుడు జరగలేదని చెప్పుకొచ్చారు. బీజేపీ వినాశకర రాజకీయాలు చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.


# ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

(మొదటి పేజీ తరువాయి)

మాస్టర్ ప్లాన్ తయారు చేశామన్నారు. పుష్కరాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడుపుతుందన్నారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజం, మెడికల్ కాలేజీ ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సంఖ్య.. బస్టాండ్ రెవెన్యూ పరంగా ముందుందని తెలిపారు. ప్రతిరోజూ 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వెళ్తుంటారని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ బస్టాండ్‌ని పెద్ద షాపింగ్ మాల్‌గా అభివృద్ధి చేస్తామని.. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఇగ్నైట్ పేరుతో క్యూనెట్ కొత్త అవతారం

## - 5వేల కోట్ల భారీ కుట్ర భగ్నం చేశాం: సిపి సజ్జన్నార్



**హైదరాబాద్,జూన్ 11** గతంలో నిషేధానికి గురైన క్యూనెట్ సంస్థ సరికొత్తగా ఇగ్నైట్ పేరుతో అవతారమెత్తిందని సీపీ సజ్జనర్ తెలిపారు. ఆ సంస్థ చేయాలనుకున్న దాదాపు రూ.5వేల కోట్ల భారీ మోసం కుట్రను భగ్నం చేసినట్లు ఆయన వెల్లడించారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. ఈ అంతర్జాతీయ నెట్‌వర్క్ గత 25 ఏళ్లుగా 'గోల్డ్ క్వెస్ట్', 'క్వెస్ట్ నెట్' 'క్యూనెట్'.. ప్రస్తుతం 'ఇగ్నైట్'గా పేరు మార్చుకుని అమాయకులను దోచుకుందని సీపీ వివరించారు. దేశంలో లక్షల్లో బాధితులున్నారని తెలిపారు. ఇలాంటి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మామిడిపండ్లు తిని అక్కాచె÷–లలెళ్లు చనిపోయిన ఘటనపై సీసీ సజ్జనర్ స్పందించారు. బాలికల అంతర్గత అవయవాల నమూనాలు భద్రపరచాలని ఆదేశించామని.. వైద్య నిపుణుల అభిప్రాయాలు తీసుకుంటున్నామని చెప్పారు. బాలికల మరణాలకు కారణాలు కనుగొంటామన్నారు. నారాయణగూడ పీఎస్ పరిధి విఠల్‌వాడిలో ఇద్దరు బాలికలు మృతిచెందిన విషయం తెలిసిందే.

# దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది

(మొదటి పేజీ తరువాయి)

నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ డబ్బు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కులసర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్–6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం–6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్–2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు. టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్' విజన్– 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం–6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేంద్రం ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రోఫేజ్–2, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సూచించారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే సమావేశానంతరం సిఎం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల అనుమతులపై చర్చించారు. మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో రెండో దశ తదితర ప్రాజెక్టులపై చర్చించారు.

# ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.

భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు, పాత ఆయకట్టుకు స్థిరీకరణ చేస్తామన్నారు. మున్నేరు – పాలేరు అనుసంధానం.. ఖమ్మం, సూర్యాపేట రైతులకు వరమన్నారు. విద్యుత్ ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటిని మళ్లించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భద్రాచలం, ఖమ్మం వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని.. ప్రతి ప్రాజెక్టుకు గడువులు నిర్దేశించి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పాత భూములనే వారికి ఎందుకు ఇవ్వరని హరీశ్‌రావు ప్రశ్నించారు. జర్నలిస్టులకు వెంటనే ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృధా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా?

# రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు మంగళం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కవిత సూచించారు. రైతును రాజు చేసేందుకు తెలంగాణ రక్షణ సేన ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని వివరించారు. అన్నదాతల కష్టాలను, వారి గొంతుకను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే నల్లగొండను వేదికగా ఎంచుకున్నట్లు టీఆర్ఎస్ చీఫ్ కవిత స్పష్టం చేశారు. ఉచిత విద్య, వైద్యం, యువతకు ఉపాధి, సామాజిక న్యాయంతో పాటు.. రైతుకు గౌరవం ఇవ్వడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆమె ప్రకటించారు. రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కవిత ధ్వజమెత్తారు. పంట చేతికొచ్చినా రైతులకు పెట్టుబడి సాయం అందలేదని.. మృగశిర కార్తె ప్రారంభమైనా ఇప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల కాలేదని మండిపడ్డారు. పెట్టుబడుల కోసం అన్నదాతలు మళ్లీ అప్పులు, తాకట్టుల వైపు వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు ధాన్యం కొనుగోళ్లలో రవాణా భారాన్ని రైతులపైనే మోపడమే కాకుండా.. క్వింటాకు 6 కిలోల తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు వ్యవసాయ శాఖపై ఒక్క సమీక్ష కూడా నిర్వహించకపోవడం.. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మూడుసార్లు రైతు భరోసాను ఎగ్గొట్టారని, రుణమాఫీ కూడా పూర్తి కాలేదని.. కేవలం ఎన్నికల సమయాన్నే చూసి నిధులు విడుదల చేస్తున్నారని విమర్శించారు. రైతులు పోరాటాలు చేస్తేనే ప్రభుత్వం నిద్ర లేస్తోందని కవిత దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా ప్రాజెక్టులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని కవిత ఆరోపించారు. జిల్లాలో రిజర్వాయర్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేశారని.. మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నల్లగొండకు కూడా నీళ్లు ఇవ్వాలని కోరారు. మరోవైపు అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తామన్న హామీ ఎటు పోయిందని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులే పెద్ద ఎత్తున అసైన్డ్ భూములను కొనుగోలు చేస్తున్నారని.. ఆ భూముల రక్షణ కోసం రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు. 'రైతు డిస్కం' పేరుతో ఉచిత విద్యుత్‌ను ఎత్తివేసేందుకు, విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని హెచ్చరించారు. తెలంగాణ రక్షణ సేన అనే ఈ కొత్త పార్టీకి, ప్రజల పక్షాన నిలిచే తమ పోరాటానికి ప్రజలందరూ సలహాలు, సూచనలు అందించి మద్దతుగా నిలవాలని కవిత కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో 10 తీర్మానాలు ఆమోదించినట్లు కవిత తెలిపారు. రైతు డిస్కం వద్దని, యూరియా యాప్ తీసేయాలని, బకాయి పడ్డ రైతు భరోసా తక్షణమే అందించాలని, కౌలు రైతులను గుర్తించి వారికి రైతు భరోసా ఇవ్వాలని, రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని, మూసీ నదిలో కాలుష్యాన్ని నివారించాలని, నిమ్మ, బత్తాయి రైతులకు అండగా నిలవాలని, పత్తి రైతుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవాలనపి, రైతు సమస్యలపై ఉమ్మడి కార్యాచరణతో భవిష్యత్ ఉద్యమాలు చేయాలని తీర్మానించారు.

# అద్దె భవనాలకు ఇక స్వస్తి

(మొదటి పేజీ తరువాయి)

గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అ÷–దదె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిథిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అదె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. మొదటి దశలో అద్దె భావనాలల్లో, శిథిలావస్థలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అ÷–దదె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో ఇప్పటికే సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్–మల్కాజిగిరి, పఠాన్ చెరువు, కోహెడ లలో భవనాలకు శంకుస్థాపన చేసుకొని పనులు కూడా ప్రారంభించుకున్నామని తెలిపారు. జిల్లా నియోజక వర్గ కేంద్రాలల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సంఖ్యకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు.

# మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి సీతక్క

◆ఆరు గ్రామ సంఘాలకు సమాఖ్య భవనాల నిర్మాణానికి శ్రీకారం

◆మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

◆రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క









ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 11 (పీపుల్స్ న్యూస్)

గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత, మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలంలోని లక్నవరం గ్రామంలో మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలోని ఆరు మహిళా సంఘాల సమాఖ్య భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సుమాంజలి, కిరణాంజలి, ప్రేమాంజలి, కమలాంజలి, పుష్పాంజలి, గీతాంజలి గ్రామ సంఘాలకు సంబంధించిన సమాఖ్య భవనాలు నిర్మించనున్నారు. ఈ భవనాలు పూర్తయిన అనంతరం మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, పొదుపు-రుణాల నిర్వహణ, జీవనోపాధి కార్యకలాపాల అమలుకు శాశ్వత కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయి. మహిళా సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా నిలుస్తున్నాయని, మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను మరింతగా సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి సీతక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, గోవిందరావుపేట గ్రామ సర్పంచ్, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క





ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 11 (పీపుల్స్ న్యూస్) గోవిందరావుపేట మండలం చల్వాయి సమీపంలో జాతీయ రహదారిపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ములుగు జిల్లా కేంద్రానికి చెందిన ఆకుల రాజు(40) పార్థివదేహానికి రాష్ట్ర మంత్రి సీతక్క పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోవిందరావుపేటలోని ఓ బ్యాంకులో ఉద్యోగిగా పనిచేస్తున్న రాజు విధులు ముగించుకుని బైక్‌పై ములుగు వెళ్తుండగా కారు ఢీకొనడంతో ప్రమాదానికి గురయ్యారు. ఘటన అనంతరం మంత్రి సీతక్క తన కాన్వాయి వాహనంలో రాజును ములుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కోసం హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాజు మృతి చెందారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిపుల చంద్రకళ, వార్డ్ కౌన్సిల్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'మా శక్తి' బ్రాండ్‌తో ములుగు మహిళా ఉత్పత్తులకు కొత్త గుర్తింపు

◆మహిళా సంఘాల ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ లక్ష్యం

◆బ్రాండింగ్ - ప్యాకింగ్ - డిజిటల్

◆మార్కెటింగ్ తో మహిళలకు ఆర్థిక సాధికారత

◆రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క







ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 11( పీపుల్స్ న్యూస్)

ములుగు జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను ఇకపై "మా శక్తి" బ్రాండ్ పేరుతో మార్కెట్లోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి మహిళా ఉత్పత్తుల "మా శక్తి" బ్రాండ్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాలు తయారు చేస్తున్న పసుపు, కారం, ఇప్పపువ్వు ఉత్పత్తులు, హస్తకళలు, పెయింటింగ్స్, బొమ్మలు, టైలరింగ్ ఉత్పత్తులు తదితర వస్తువులకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా "మా శక్తి" బ్రాండ్‌ను రూపొందించినట్లు తెలిపారు. బ్రాండింగ్, ప్యాకింగ్, లేబులింగ్ ద్వారా ఉత్పత్తులకు విలువ పెరగడంతో పాటు మార్కెట్లో విశ్వసనీయత, గౌరవం లభిస్తాయని పేర్కొన్నారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులను జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు తీసుకెళ్లే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి డిజిటల్ వేదికల ద్వారా విక్రయాలకు అవకాశం కల్పించి మహిళల ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు ఒకే బ్రాండ్, ఒకే గుర్తింపు కల్పించడం ద్వారా ములుగు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు లభించడంతో పాటు మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెట్లో ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడుతుందని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి ఆధునిక నైపుణ్య శిక్షణలు అందించనున్నట్లు తెలిపారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు అవసరమైన యూనిఫాంల తయారీలో మహిళా సంఘాలకు అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. అలాగే మదర్ ఫౌండేషన్ వంటి సంస్థల సహకారంతో ప్రత్యేక శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళలను స్వయం ఉపాధి రంగంలో మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణతో పాటు మహిళలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఆకులతో తయారుచేసే ప్లేట్లు, గ్లాసుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ మహిళా సంఘాల ద్వారా పర్యావరణహిత ఉత్పత్తుల తయారీకి ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు. మేడారం, లక్నవరం, బొగత జలపాతం, రామప్ప వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో మహిళా సంఘాల ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ఉత్పత్తులను పర్యాటక రంగంతో అనుసంధానం చేయడం ద్వారా అధిక ఆదాయం సమకూరే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, జిల్లాలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో తయారవుతున్న అన్ని ఉత్పత్తులకు ఒకే బ్రాండింగ్, ఒకే లేబులింగ్ విధానం తీసుకురానున్నట్లు తెలిపారు. "మా శక్తి" బ్రాండ్ ద్వారా ఉత్పత్తులను రాష్ట్ర, దేశీయ మార్కెట్లతో పాటు అంతర్జాతీయ మార్కెట్లలోనూ విక్రయించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు. డిజిటల్ మార్కెటింగ్, ప్యాకింగ్, బ్రాండింగ్, మూలధన సదుపాయాలు, మార్కెట్ అనుసంధానం కల్పించడం ద్వారా మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. మహిళల ఉత్పత్తులను లాభదాయక వ్యాపారాలుగా తీర్చిదిద్ది ములుగు జిల్లాను మహిళా పారిశ్రామిక అభివృద్ధికి ఆదర్శ జిల్లాగా నిలబెడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చంద్రశేఖర్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, అదనపు డీఆర్డీఓ గొట్టె శ్రీనివాస్, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# నేడు శుక్రవారం రామచంద్రపూర్ గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

**- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 11 (పీపుల్స్ న్యూస్)

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకొని పరిష్కరించే విధంగా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్లంపల్లి మండలం రామచంద్రపురం గ్రామంలోని రైతు వేదిక లో గ్రామాల ప్రజలకు శుక్రవారం ఉదయం 8:00 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపడానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో మల్లంపల్లి మండలం లోని గుర్తుర్ తండా, కొడిశలకుంట, ముద్దనూరు తండా, రామచంద్రపూర్, భూపాల్ నగర్, శివ తండ గ్రామ పంచాయతీల పరిధి గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, రెండు గ్రామాల పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నత అధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

శుక్రవారం,
జూన్ 12, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## ఉద్యోగం పేరిట మోసానికి పాల్పడిన నిందితుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 11 (పీపుల్స్ న్యూస్) :** ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి ఒక వ్యక్తి నుండి రూ. 10 లక్షలు వసూలు చేసి మోసానికి పాల్పడటమే కాకుండా, బాధితుడిని బెదిరింపులకు గురిచేసిన కేసులో నిందితుడికి న్యాయస్థానం కఠిన శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. ఈ కేసులో చాదర్‌ఘాట్ పోలీసులు సమర్పించిన పక్కా ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని నేరస్థుడిగా నిర్ధారిస్తూ తీర్పు వెలువరించింది. వివరాల ప్రకారం....... నిర్మల్ జిల్లా , నిర్మల్, సోమవార్‌పేట కు చెందిన అనంతూల అభిలాష్, (24 ) బాధితుడు శ్యామ్ సుందర్ ఒకరికొకరు పాత పరిచయస్తులు. తనకు పలువురు ప్రముఖులతో మంచి సంబంధాలు ఉన్నాయని, రూ. 10,000/- అందిస్తే మంచి జీతంతో కూడిన ఉద్యోగం ఇప్పిస్తానని అభిలాష్ బాధితుడిని నమ్మించాడు. దీంతో బాధితుడు తన స్నేహితుల సమక్షంలో నిందితుడికి రూ. 10,000/- నగదును అందజేశాడు. ఆ సమయంలో నిందితుడు పూచీకత్తుగా రూ. 10 లక్షల చెక్కును ఇస్తూ, బాధితుడి నుండి కొన్ని ఖాళీ చెక్కులు, ప్రోనోట్‌ను తీసుకున్నాడు. అయితే నెలకు పైగా గడుస్తున్నా ఉద్యోగం ఇప్పించకపోగా, బాధితుడు గట్టిగా నిలదీయడంతో వాయిదాలు వేస్తూ వచ్చాడు. ఈ క్రమంలో 05.03.2017న బాధితుడు ఫోన్ చేయగా, నిందితుడు కొంతమంది సంఘవిద్రోహ శక్తులతో కలిసి బాధితుడి ఇంటికి వచ్చి ప్రాణాలు తీస్తామని తీవ్ర పరిణామాలకు గురిచేస్తామని బెదిరించాడు. దీనిపై బాధితుడు నాంపల్లిలోని న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, కోర్టు ఆదేశాల ప్రకారం చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసుపై సుదీర్ఘ విచారణ అనంతరం, గురువారం నాంపల్లిలోని ఎ××× ఎసీజేఎం కోర్టు న్యాయమూర్తి సిహెచ్. సంపత్ తుది తీర్పును వెలువరించారు. పోలీసుల తరపున సాక్ష్యాలు నిరూపితం కావడంతో నిందితుడు అనంతూల అభిలాష్‌కు ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష రూ. 10,000/- జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ఈ కేసులో అద్భుతమైన దర్యాప్తు జరిపిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్/సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ. రాజశేఖర్ రెడ్డి ని, కోర్టులో సమర్థవంతంగా వాదనలు వినిపించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుమారి జె. రమణి ని చాదర్‌ఘాట్ ఎస్‌హెచ్‌ఓ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే వర్టికల్స్ నిర్వహణలో కీలక పాత్ర పోషించి, నిందితుడికి శిక్ష పడేలా నిరంతరం శ్రమించిన సీడీఓ ఎమ్. శ్రవణ్, ప్రాసెస్ డ్యూటీ సిబ్బంది జి. సాయినాథ్ మహేష్‌లను ఎస్‌హెచ్‌ఓ అభినందించారు.

# రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు సాధించాలి

- పంటల మార్పిడి, సేంద్రియ సాగుపై దృష్టి సారించాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క













**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 11( పీపుల్స్ న్యూస్)** రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక లాభాలు సాధించాలని, పంటల మార్పిడి సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారుగురువారం గోవిందరావుపేట మండలం సోమలగడ్డ క్రాస్ వద్ద పీఎస్ఆర్ గార్డెన్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, ఆత్మ సౌజన్యంతో నిర్వహించిన జిల్లా స్థాయి మెగా రైతు మేళా కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పంటల మార్పిడి విధానం, నూతన వంగడాల వినియోగం, ఎరువుల వినియోగాన్ని తగ్గించే పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం, ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగం, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే శాస్త్రీయ సాగు విధానాలు, వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు సంప్రదాయ సాగుతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, పంటల మార్పిడి ద్వారా భూసారాన్ని కాపాడుకుంటూ అధిక దిగుబడులు సాధించాలని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తున్న సాంకేతిక సూచనలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వ్యవసాయ సాగులో అధిక రసాయనాలు ఉపయోగిస్తే అనేక అనర్థాలకు దారి తీస్తుంది సేంద్రియ వ్యవసాయాలతో ఆరోగ్యకర జీవనం సాధ్యపడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, రైతు రుణమాఫీ ద్వారా రూ.21 వేల కోట్లను విడుదల చేసి దేశంలోనే అతిపెద్ద రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు.రైతు భరోసాతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నామని, రైతుల పంటను కొనుగోలు చేయడంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ములుగు జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరిస్తుండటం సంతోషకరమని పేర్కొన్నారు. జిల్లాలో తొలి దశలో ప్రారంభమైన ఆయిల్ పామ్ సాగు ప్రస్తుతం వేలాది ఎకరాలకు విస్తరించిందని, తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం అందించే పంటగా రైతులు దీనిని స్వీకరించాలని సూచించారు. పోడు, బీడు భూముల్లో కూడా ఆయిల్ పామ్‌తో పాటు ప్రత్యామ్నాయ వాణిజ్య పంటలను సాగు చేసి ఆదాయం పెంచుకోవాలని కోరారు.వ్యవసాయ భూములు ఉన్నప్పటికీ పట్టాలు లేని రైతులకు కూడా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. విత్తనాలు, ఎరువులు, పంట కొనుగోలు వంటి అంశాల్లో ఎలాంటి వివక్ష లేకుండా రైతులకు సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగం ద్వారా ఖర్చులు తగ్గించడంతో పాటు ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటలను సాగు చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంలో మెగా రైతు మేళాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని సూచించారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలు, నూతన సాగు పద్ధతులను రైతులకు చేరువ చేయడం ద్వారా వ్యవసాయాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.వ్యవసాయ ఉత్తమ రైతులను రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క,ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సన్మానించి అభినందించారు. రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం పీఎస్ఆర్ గార్డెన్ ఆవరణలో ఏర్పాటు చేసిన వ్యవసాయానికి సంబంధించిన వివిధ స్టాల్స్‌ను మంత్రి సీతక్క, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి సందర్శించారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య, అనుబంధ రంగాలకు సంబంధించిన ప్రదర్శనలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన వరి నాటు యంత్రాన్ని మంత్రి సీతక్క స్వయంగా నడిపి దాని పనితీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్,ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు,జిల్లా అధికారులు,ములుగు,ఏటూరు నాగారం ఆత్మ కమిటీ చైమెన్లు రవీందర్ రెడ్డి,కర్ల అరుణ, చల్వాయి,గోవిందరావు పేట గ్రామాల సర్పంచ్ లు,సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యలో విప్లవాత్మక సంస్కరణలు



**హైదరాబాద్, జూన్11, :** తెలంగాణ గురుకుల విద్యావ్యవస్థలో మరో కీలక ముందడుగు పడింది. టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. అణగారిన వర్గాల విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యారంగంలో సమగ్ర సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఈ సమావేశంలో డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు యూజీసీ వేతన స్కేలు అమలు దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. అలాగే గురుకుల డిగ్రీ కళాశాలల నిర్వహణ కోసం ప్రత్యేక పరిపాలనా విభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు న్యాక్ ( గుర్తింపు సాధన కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.విదేశీ విద్యను అభ్యసించేందుకు వెళ్లే ఎస్సీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఆర్థిక సహాయం అందించే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా మరో 9 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేసి ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత స్థాయి శిక్షణ అందించనున్నారు. వైద్య, ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా 9వ తరగతి నుంచే నీట్, జేఈఈ కోచింగ్ అందించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ఆధునిక సాంకేతిక అవసరాలకు అనుగుణంగా గురుకుల డిగ్రీ కళాశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఆ×) కోర్సులను ప్రవేశపెట్టనున్నారు.గురుకుల ఫార్మసీ కళాశాల స్థాపనకు ఆమోదం..హైదరాబాద్‌లో గురుకుల ఫార్మసీ కళాశాల స్థాపనకు ఆమోదం లభించింది. అలాగే పార్ట్‌టైమ్ అధ్యాపకుల పారితోషికాల పెంపునకు కూడా టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ ఆమోదం తెలిపింది. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం 'ఫోన్ మిత్ర' అనే ప్రత్యేక సేవను అందుబాటులోకి తీసుకురానున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని గురుకులాల్లో ఉమ్మడి పోషకాహార మెనూను అమలు చేయాలని నిర్ణయించారు. విద్యతో పాటు క్రీడలు, వృత్తి విద్యకు కూడా మరింత ప్రాధాన్యం ఇవ్వాలని బోర్డు నిర్ణయించింది. అదేవిధంగా రాష్ట్రంలోని 133 గురుకుల విద్యాసంస్థలకు శాశ్వత భవనాల నిర్మాణంపై తీర్మానం ఆమోదించారు. దీనివల్ల విద్యార్థులకు మెరుగైన వసతి, విద్యా వాతావరణం కల్పించే అవకాశం ఏర్పడనుంది.

విద్యాతోనే సామాజిక సాధికారత: మంత్రి అడ్లూరి లక్ష్మణవిద్యాతోనే సామాజిక విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని గురుకులాల్లో ఉమ్మడి పోషకాహార మెనూను అమలు చేయాలని నిర్ణయించారు. విద్యతో పాటు క్రీడలు, వృత్తి విద్యకు కూడా మరింత ప్రాధాన్యం ఇవ్వాలని బోర్డు నిర్ణయించింది. అదేవిధంగా రాష్ట్రంలోని 133 గురుకుల విద్యాసంస్థలకు శాశ్వత భవనాల నిర్మాణంపై తీర్మానం ఆమోదించారు. దీనివల్ల విద్యార్థులకు మెరుగైన వసతి, విద్యా వాతావరణం కల్పించే అవకాశం ఏర్పడనుంది.సాధికారత సాధ్యమవుతుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సీఎంరేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ గురుకులాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

## నూనె గింజలు, పప్పుధాన్యాల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి



**కారేపల్లి, జూన్ 11 :** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో అధిక నీరు అవసరం ఉన్న వరి, మిరప వంటి పంటలకు బదులుగా నూనె గింజలు, పప్పుధాన్యాలు, తృణధాన్యాలు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ రైతులకు సూచించారు. గురువారం సింగరేణి మండల పరిధిలోని పలు విత్తనాల దుకాణాలను ఏడీఏ తనిఖీ చేశారు. అనంతరం సీతారాంపురం, అప్పాయిగూడెం గ్రామాల్లో రైతులతో సమావేశమై వ్యవసాయ సూచనలు చేశారు. భూమిలో తగినంత తేమ ఉన్నప్పుడే విత్తనాలు విత్తుకోవాలని, లైసెన్స్ పొందిన విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. గ్రామాల్లో తిరుగుతూ ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించే దిశగా యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా, డీఏపీకి ప్రత్యామ్నాయంగా లని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) బి.నరేశ్, ఎస్కే.మున్నీ పాల్గొన్నారు.

## అప్పట్లో క్యూనెట్, ఇప్పుడు ఇగ్నైట్


**హైదరాబాద్ :** పేరు మార్చి ప్రజలను ఏమార్చేందుకు ప్రయత్నం చేసిన ముఠాను పోలీసులు పట్టుకున్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరిట దేశవ్యాప్తంగా వేల కోట్ల దోపిడీకి ప్లాన్? చేసిన అంతర్జాతీయ ముఠాను హైదరాబాద్ పోలీసులు గుట్టురట్టు చేశారు. గతంలో క్యూనెట్ పేరిట అనేక మందిని ముంచేసిన ఆ కేటుగాళ్లే, ఇప్పుడు ఇగ్నైట్ పేరుతో మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు గుర్తించారు. సంస్థను ప్రారంభించిన 18 రోజుల్లోనే గ్యాంగ్?ను కటకటాల్లోకి నెట్టారు.కొత్తగా ప్లాన్ చేసినా : రంగులు మార్చే ఊసరవెల్లిలా పాతికేళ్లుగా పలు పేర్లతో క్యూనెట్ సరికొత్త అవతారాలు ఎత్తుతోంది. చిన్న చిన్న పనులు చేసి కూడబెట్టిన సొమ్మును స్వాహా చేసేందుకు సిద్ధమైంది. గోల్డ్‌క్వెస్ట్, క్వెస్ట్‌నెట్, క్యూనెట్ వంటి అనేక పేర్లతో రూపాంతరం చెందుతూ వస్తున్న ఈ నెట్‌వర్క్? హైదరాబాద్ పోలీసుల కళ్లుగప్పేందుకు సరికొత్త ప్లాన్ వేసింది.ఇగ్నైట్ పేరుతో చైన్ లింక్ దందా : ఈ సంవత్సరం



మే 18వ తేదీన చండీగఢ్ కేంద్రంగా ఇండీకనెక్ట్ వెంచర్స్ అనే డమ్మీ సంస్థని రిజిస్టర్ చేసింది. దీని ద్వారా 'ఇగ్నైట్' అనే చైన్ లింక్ దందాను దేశవ్యాప్తంగా విస్తరించాలని పక్కాగా ప్లాన్? చేసింది. జనాలను ఆకర్షించేందుకు ఈ ముఠా ఎంచుకున్న మార్గాలు చాలా వినూత్నంగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వాట్సాప్ గ్రూపులు, జూమ్ కాల్స్ మీటింగులు, ప్రముఖ షాపింగ్ మాల్స్ వేదికగా, మధ్యతరగతి, ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలనే లక్ష్యంగా చేసుకున్నారని తెలిపింది.మరికొంత మందిని చేర్పిస్తే కమీషన్ : మార్కెట్లో కేవలం రూ.600 మాత్రమే విలువ చేసే ఓ సాధారణ ఎలక్ట్రిక్ టూత్‌బ్రష్ చేతిలో పెట్టి, ఏకంగా సభ్యత్వ రుసుం పేరుతో ఏకంగా రూ.60 వేలు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. తొలుత చేరిన వారు మరికొంత మందిని చేర్పిస్తే, భారీగా కమీషన్లు వస్తాయని ఆశచూపినట్లు విచారణలో వెల్లడైంది. ఆ దందా హైదరాబాద్‌లో కాలుమోపుతున్న తరుణంలోనే కొందరు బాధితులు చేశారు. మోసం చేసే ప్లాన్ వారి దగ్గర ఉంది. గతంలోనూ ఇదే ముఠా రూ.7500 కోట్ల వరకు మోసం చేశారు. లక్షల్లో బాధితులున్నారు. 2001 నుంచే వివిధ పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారు. ఇటీవల ఇగ్నైట్ పేరుతో కొత్త సంస్థను ప్రారంభించారు. మీరు జాయిన్ అయ్యాక మరొకరిని చేర్చుకోవాలని కోరితే అప్రమత్తం కావాలి, చట్టరీత్య అలాంటివి నేరం

# ఫ్యూచర్ సిటీతో తెలంగాణకు అంతర్జాతీయ ఖ్యాతి

**-- సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టికి సీనియర్ జర్నలిస్ట్ పొన్నాల గౌరీశంకర్**



**బాలానగర్ జూన్ 12 ( పీపుల్స్ న్యూస్**

తెలంగాణను ప్రపంచ పటంలో మరింత ప్రత్యేకంగా నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ రూపకల్పనపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి, భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా రూపొంది స్తున్న ఈ మహత్తర ప్రణాళికకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం వహించడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ పొన్నాల గౌరీశంకర్ మాట్లాడుతూ, ఫ్యూచర్ సిటీ కేవలం ఒక నిర్మాణ ప్రాజెక్టు కాదని, తెలంగాణ భవిష్యత్తును తీర్చిదిద్దే అభివృద్ధి నమూనా అన్నారు. ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించేలా ఆధునిక సాంకేతికత, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, పర్యావరణ పరిరక్షణకు సమన్వయంగా ఈ నగరాన్ని రూపొందించడం ముఖ్యమంత్రి దూరదృష్టికి నిదర్శనమని కొనియాడారు. ఈ మేరకు మాట్లాడుతూ, గతంలో ఫార్మా పేరుతో భూములు సేకరించిన సందర్భాల్లో పలువురు రైతులు, భూ యజమానులు నష్టపోయారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములు ఇచ్చిన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, భూమి కోల్పోయిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా, భూములిచ్చిన వారికి తగిన భరోసా, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి ఫలాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక ప్రాంతాల అభివృద్ధి వేగవంతమై, యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఫ్యూచర్ సిటీకి ఒక రూపశిల్పిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలిచారని, తెలంగాణను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా చేసే ఈ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రగతికి మార్గదర్శకంగా నిలిచే ఈ బృహత్తర కార్యంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ముఖ్యాంగా ఫ్యూచర్ సిటీతో తెలంగాణకు అంతర్జాతీయ గుర్తింపు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే నగర నిర్మాణ లక్ష్యమని, భూములిచ్చిన రైతులు, భూ యజమానుల కు పూర్తి న్యాయం, ఉపాధి, పెట్టుబడులు, అభివృద్ధికి కొత్త అవకాశా లు ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలన్న పిలుపు. సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టికి కాంగ్రెస్ నాయకుల అభినందనలు "ఫ్యూచర్ సిటీ తెలంగాణ భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుంది. అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.చింతల నర్సింహారెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి.

**- చెల్పూరి రాము డిమాండ్.**



**(జమ్మికుంట**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో రాము మాట్లాడుతూ, వర్షాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు హామీ ఇచ్చిన రైతు భరోసా నిధులను ఇప్పటివరకు విడుదల చేయకపోవడం రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని పేర్కొన్నారు.రైతులు ప్రస్తుతం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసే కీలక సమయంలో ఉన్నారని, రైతు భరోసా నిధులు అందకపోవడంతో సాగు పనులు ఆలస్యమవుతున్నాయని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి ?15,000 రైతు భరోసా అందజేస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాల్లో ఎకరానికి ?15,000 చొప్పున రైతు భరోసా నిధులను జమ చేయాలని, వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని కోరారు.రైతాంగ సమస్యలను పరిష్కరించకపోతే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సదాశివ హైస్కూల్ యాజమాన్యానికి తొత్తుగా మారిన బాలానగర్ ఎంఈఓను వెంటనే సస్పెండ్ చేయాలి

**-- అక్రమాలను కప్పిపుచ్చేందుకు అధికార దుర్వినియోగం చేస్తున్నారని విద్యార్థి, యువజన సంఘాల ఆగ్రహం...**

**-- ఆర్ఎస్‌యూ, యూఎస్ఎఫ్ఐ, టీపీవైఎఫ్ నాయకుల డిమాండ్**

**-- చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిక**

**బాలానగర్ జూన్ 12 ( పీపుల్స్ న్యూస్)**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ ఫిరోజ్‌గూడలోని సదాశివ హైస్కూల్ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న బాలానగర్ మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ)పై వెంటనే సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ), యునైటెడ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (యూఎస్ఎఫ్ఐ), తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ (టీపీవైఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి నగేష్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, సదాశివ హైస్కూల్ యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు భారం మోపుతూ అక్రమంగా పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు నిర్వహిస్తున్నందుకు నిరసనగా బుధవారం విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ఎదుట ధర్నా చేపట్టామని తెలిపారు. ధర్నా సందర్భంగా ఎంఈఓకు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ ఆయన స్పందించలేదని, సమస్య పరి ష్కారానికి ముందుకు రాకపోగా పాఠశాల యాజమాన్యం తో కుమ్మక్కై ఉద్యమకారుల అరెస్టులకు కారణమయ్యారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై స్పందించాల్సిన అధికారి, యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించడం విద్యాశాఖ ప్రతిష్ఠను దెబ్బతీసే చర్య అని విమర్శించారు. అంతేకాకుండా, బుధవారం ఉదయం విద్యార్థి సంఘాల ప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పాఠశాలకు వెళ్లిన ఎంఈఓ, పుస్తకాల నిల్వలు లేని ఒక గదిని మాత్రమే సీజ్ చేసి తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి వెళ్లిపోయారని ఆరోపించారు.




అసలు అక్రమాలు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించకుండా కేవలం నాటకీయ చర్యలకు పరిమితం కావడం వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. సదాశివ హైస్కూల్ యాజమాన్యం అక్రమాలను కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తున్న అధికారులపై కూడా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులు తమ విధులను విస్మరిస్తే సహించబోమని హెచ్చరించారు.బాలానగర్ ఎంఈఓపై వెంటనే సస్పెన్షన్ చర్యలు తీసుకుని, పాఠశాల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని జిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వీసీకే పార్టీ హైదరాబాద్ అధ్యక్షుడు సిరిపల్లి రమేష్, ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు గరుగుల రాజు, టీపీవైఎఫ్ నాయకుడు నరేష్, యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బ్యాగరి వెంకటేష్ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.


# ప్రియుడితో కలిసి భర్తను చంపేందుకు యత్నం?

**టేకుమట్ల, జూన్ 12**

భార్య, ఆమె ప్రియుడిగా అనుమానిస్తున్న వ్యక్తి కలిసి తనను హత్య చేసేందుకు ప్రయత్నించారని ఓ రైతు పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఘటన బోయినపల్లి మండల పరిధిలో వెలుగుచూసింది. వెంకట్రావుపల్లి బి గ్రామానికి చెందిన బచ్చల చిన్న రవి తన భార్య లక్ష్మికి బోయినపల్లి(గర్మిళ్లపల్లి) గ్రామానికి చెందిన ఈళ్ళ రాజుతో కొంతకాలంగా అక్రమ సంబంధం ఉందని అనుమానిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ విషయమై పలుమార్లు హెచ్చరించినప్పటికీ ఆమె ప్రవర్తనలో మార్పు రాలేదని ఆరోపించాడు. ఈ నెల 9న పని నిమిత్తం జమ్మికుంటకు వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకున్న అనంతరం అలసటతో మంచంపై విశ్రాంతి తీసుకుంటుండగా రాత్రి సుమారు 8.15 గంటల సమయంలో మెలకువ వచ్చిందని తెలిపాడు. ఆ సమయంలో తన భార్య లక్ష్మి, ఈళ్ళ రాజు కలిసి కరెంటు వైర్‌ను తన కాళ్లకు తగిలించి ప్లగ్‌లో పెట్టి హత్య చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించాడు. తాను గట్టిగా కేకలు వేయడంతో ఇద్దరూ కలిసి గొంతు నులిమి చంపేందుకు యత్నించారని, అయితే వారి చెర నుంచి తప్పించుకుని బయటకు పరిగెత్తి పక్కింటి వారికి విషయం చెప్పినట్లు పేర్కొన్నాడు. దీంతో ఇద్దరూ అక్కడి నుంచి పరారైనట్లు తెలిపాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

# కార్యక్రమాల అమలుపై నిరంతర పర్యవేక్షణ అవసరం

**- డీఎంహెచ్‌వో డా. రాం కుమార్**



**హనుమకొండ జూన్ 11)**

ఆరోగ్య కార్యక్రమాల అమలును ప్రోగ్రాం అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.డి. రాం కుమార్ సూచించారు. గురువారం తన చాంబర్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో టిబి, ఎన్సీడీ, మాతాశిశు సంక్షేమం, ఇమ్యునైజేషన్ తదితర కార్యక్రమాల పురోగతిని ఆయన సమీక్షించారు. లక్ష్య సాధనలో వెనుకబడిన పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, సబ్‌సెంటర్లపై ప్రత్యేక దృష్టి సారించి కారణాలను గుర్తించాలని ఆదేశించారు. హనుమకొండ జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అదనపు డీఎంహెచ్‌వో డా. మదన్ మోహన్ రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. ప్రదీప్ రెడ్డి, డిప్యూటీ సివిల్ సర్జన్లు డా. మహేందర్, డా. మురళి, డా. శ్రీనివాస్, డా. జ్ఞానేశ్వర్, డా. రుబీనా తదితర అధికారులు పాల్గొన్నారు.

# చిలకపచ్చ చీరలో మెరిసిన మన ఇంటి ఆడబిడ్డ దనసరి అనసూయ సీతక్క.

**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 11 (పీపుల్స్ న్యూస్)**

బతుకమ్మ పండుగ అంటే తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సంస్కృతికి, ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి ప్రతీక. అలాంటి పండుగ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు కానుకగా ఇవ్వనున్న చీరను కట్టుకున్న సందర్భంగా..

చిలకపచ్చ చీర కట్టుకున్న దనసరి అనసూయ సీతక్క రూపం చూసినప్పుడు, అది ఒక రాజకీయ నాయకురాలి అలంకారం కంటే ఎక్కువగా తెలంగాణ పల్లె ఆడపడుచు సొగసును గుర్తు చేస్తుంది.చిలకపచ్చ రంగు ప్రకృతి, పచ్చదనానికి సంకేతం. అదే విధంగా సీతక్క వ్యక్తిత్వం కూడా ఆడంబరాలకు దూరంగా, నేలతల్లితో మమేకమైన సహజత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఖరీదైన వస్త్రాల కంటే సాధారణ చీరలో కనిపించే ఆమె రూపం, పదవులు ఎంత ఉన్నా మూలాలను మరచిపోని మనస్తత్వానికి నిదర్శనంగా నిలుస్తుంది.ఆమె సరళత అంటే కేవలం దుస్తుల్లోనే కాదు, ప్రజలతో మెలిగే తీరులో కూడా కనిపిస్తుంది. గిరిజన గూడెల్లోనైనా, పల్లె బాటల్లోనైనా, మహిళల మధ్యనైనా ప్రత్యేక హంగు ఆర్భాటాలు లేకుండా కలిసిపోవడం ఆమె వ్యక్తిత్వంలోని సహజమైన లక్షణం. అందుకే చాలా మంది ఆమెను నాయకురాలిగా మాత్రమే కాకుండా, తమ ఇంటి ఆడబిడ్డగా భావిస్తారు. చిలకపచ్చ చీర కట్టుకున్న తెలంగాణ ఆడబిడ్డలా... పూల బతుకమ్మ చుట్టూ నిలిచిన పల్లె సోయగంలా...పదవికి ఆభరణాలు అక్కర్లేదని...సరళతే నిజమైన అందమని చెప్పే వ్యక్తిత్వం సీతక్కది...నేల వాసనను మరచిపోని మనసు...ప్రజల కష్టాల్లో తనను తాను చూసుకునే మానవత్వం..సహజత్వానికే చిరునామాగా నిలిచే తెలంగాణ కుమార్తె ఆమె.బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని, విస్తృతంగా గుర్తించబడింది. అలాంటి పండుగలో ఆడబిడ్డల కోసం రాష్ట్ర ప్రభుత్వం కానుకగా ఇస్తున్న చీరలో



ప్రత్యక్షం అయిన సీతక్క సాధారణ చీరలో, సహజమైన చిరునవ్వుతో కనిపించే సీతక్క రూపం తెలంగాణ సంస్కృతి



యొక్క సాదాసీదా అందాన్ని మరింత ప్రతిఫలింపజేస్తుంది...

# తౌటం ఝాన్సీ రాణి కి నారి శక్తి" అవార్డు

**జూన్ 11. కమలాపూర్ .** భారతదేశ సేవారంగంలో అగ్రగామిగా ఉండబడిన భారత్ కి అన్మోల్ సంస్థ వారు భారతదేశంలో వివిధ రంగాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్న మహిళలను ఎంపిక చేసి హైదరాబాద్ గ్రీన్ పార్క్ హోటల్ మేరీ గోల్డ్ వేదికగా తెలంగాణ నుండి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ ను రాజకీయ, రైతు సేవ విభాగం కింద "నారి శక్తి" అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలతో పాటు రాజకీయ రంగంలో కూడా పురుషులతో సమానంగా అగ్రగామిగా నిలబడాలని కోరారు. నా ప్రతిభను గుర్తించి దేశవ్యాప్తంగా 40 మంది మహిళలతో పాటు నన్ను ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశానన్నారు.




# రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల విస్తరణ ఆలస్యం - కారణమిదే



**హైదరాబాద్ :** తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ఈనెల 8 వ తేదీనే ప్రవేశించాయి. 2,3 రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. అయితే అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. నైరుతి రుతుపవనాల్లో చురుకుదనం లేకపోవడం వల్ల విస్తరణ ఆలస్యం అవుతోంది. ఇప్పటికి దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల వరకు మాత్రమే రుతుపవనాలు విస్తరించాయి. రాగల 2 రోజుల్లో రాష్ట్రమంతటా విస్తరించే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.భిన్న వాతావరణ పరిస్థితులు : నైరుతి వచ్చినా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు ఉన్నాయి. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తుండగా.. ఉత్తర తెలంగాణలో ఇంకా ఎండలు మండుతున్నాయి. వడగాల్పులు ప్రభావం కూడా అధికంగానే ఉంది. రుతుపవనాల విస్తరణలో జాప్యమే ఇందుకు కారణం. విస్తరణ పూర్తయితే రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుంది. నైరుతి ప్రభావంతో ఇప్పటికే రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజుల క్రితం హైదరాబాద? పరిధిలో భారీ వర్షం పడింది.ఇవాళ నాగర్‌కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రేపు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. అయితే ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఇవాళ, రేపు వడగాల్పుల ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది.వాతావరణ శాఖ అధికారి ఏమంటున్నారంటే : రుతుపవనాల విస్తరణలో ఆలస్యానికి ఎల్?నినో ప్రభావంతో పాటు మందకోడిగా సాగడం కారణమని వాతావరణశాఖ అధికారి శ్రీనివాస్?రావు తెలిపారు. కేరళలో ప్రవేశించిన తొలిరోజుల్లో కొద్దిగా నెమ్మదించి, అనంతరం పుంజుకున్నాయని చెప్పారు. అయితే ఈ విస్తరణలో ఆలస్యం, వర్షపాతంపై ప్రభావం చూపే అవకాశం లేదని చెప్పారు. ఈ సంవత్సరం ఎల్?నినో ప్రభావం కచ్చితంగా ఉంటుందని, ఫలితంగా 90 శాతమే వర్షపాతం నమోదవుతుందని అంచనాలు ఉన్నాయని చెప్పారు.రానున్న రెండు మూడు రోజుల్లో తెలంగాణ అంతటా రుతుపవనాలు వ్యాపిస్తాయన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో భిన్న వాతావరణ పరిస్థితులు ఉన్నాయని, దక్షిణ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండగా.. ఉత్తర ప్రాంతంలోని అనేక జిల్లాలో హీట్?వేవ్? పరిస్థితులున్నాయని చెప్పారు. రానున్న రెండు మూడు రోజులపాటు ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో హీట్?వేవ్? పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని తెలిపారు. అదే దక్షిణ ప్రాంతంలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు.అప్పుడే రైతులు సిద్ధం కావాలి : రుతుపవనాలు తెలంగాణ అంతటా విస్తరించాక.. అల్పపీడన ద్రోణి తోడైతే మరింత విస్తారంగా వానలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. అయితే ఈ ముందస్తు వర్షాలను చూసి రైతులు పంటలకు సిద్ధం కావడం మంచిది కాదని సూచించారు. రుతుపవనాలు పూర్తిగా విస్తరించాక కురిసిన వర్షాల ఆధారంగానే రైతులు నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

# ఒకప్పుడు ఫొటో అంటే జీవితాంతం దాచుకునే ఒక మధుర జ్ఞాపకం.




నేటి డిజిటల్ యుగంలో అది సరికొత్త ఇబ్బందులకు దారితీస్తోంది. వివాహాలు, పుట్టినరోజు వేడుకలు, కార్పొరేట్ ఈవెంట్లలో ఎంతోమంది ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లు అత్యాధునిక కెమెరాలతో ఫొటోలు తీస్తారు. కానీ వేడుక ముగిసిన తర్వాత ఆ ఫొటోలు సదరు వ్యక్తులకు చేరడం మాత్రం కష్టంగా మారుతోంది. వాటి కోసం నిర్వాహకులను బ్రతిమిలాడటమో లేదా పబ్లిక్ డ్రైవ్ లింకులలో గంటల తరబడి వెతకడమో చేయాల్సి వస్తోంది. ఈ లింకులతో ముఖ్యంగా మహిళల వ్యక్తిగత గోప్యతకు పెద్ద సవాల్‌గా మారుతోంది. ఈ సమస్యనే వ్యాపార అవకాశంగా మార్చుకున్నారు హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యువతులు.బంధుమిత్రుల వివాహ వేడుకకో, కాలేజీ ఈవెంట్‌కో వెళ్తాం. చక్కగా ముస్తాబై ఎన్నో ఫొటోలు దిగుతాం. తీరా ఆ జ్ఞాపకాలను మళ్లీ చూసుకుందామంటే ఆ ఫొటోలు ఎక్కడున్నాయో, ఎవరి దగ్గరున్నాయో తెలియని పరిస్థితి. ఒకవేళ డిజిటల్ డ్రైవ్ లింకులు పంపినా, వేలాది ఫొటోల నుంచి మన ఫొటోలను వెతుక్కోవడం ఓ పెద్ద తలనొప్పిగా మారుతోంది. ఈ సమస్యకు అత్యాధునిక సాంకేతికతతో సరికొత్త పరిష్కారం చూపారు హైదరాబాద్‌కు చెందిన మౌనిక, బిందు అనే ఇద్దరు యువతులు. ఏఐ, ఫేస్ రికగ్నిషన్ సాయంతో 'చిత్రాలయ్' అనే వినూత్న స్టార్టప్‌కు శ్రీకారం చుట్టారు.స్కాన్? చేసి సెల్ఫీ దిగితే చాలు : బిందు ఎంబీఏ పూర్తి చేసి ఓ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలో ఉద్యోగం చేసింది. మౌనిక బీటెక్ చదివి జీఎమ్?ఆర్? ఇన్నోవెక్స్‌లో వర్క్ చేసింది. హైదరాబాద్‌లో జరిగిన ఒక ఈవెంట్‌లో పరిచయమైన ఈ ఇద్దరి ఆలోచనలు కలిశాయి. టెక్నాలజీని వినియోగించుకుని సామాన్యుల లైఫ్‌ని ఈజీ చేయాలనుకున్నారు. అలా గతేడాది మే నెలలో పుట్టిందే ఈ చిత్రాలయ్ స్టార్టప్. ఇది పనిచేసే విధానం అత్యంత సులభం. ఏదైనా వేడుక లేదా ఈవెంట్‌కు వెళ్లినప్పుడు అక్కడ చిత్రాలయ్ సిద్ధం చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాల్సి ఉంటుంది.తదనంతరం మన ముఖం స్పష్టంగా కనిపించేలా ఒక సెల్ఫీ తీసుకుంటే చాలు. ఆ ఈవెంట్‌లో ప్రొఫెషనల్ కెమెరాలతో తీసిన వేలాది ఫొటోల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ సాయంతో చిత్రాలయ్ మనల్ని క్షణాల్లో గుర్తిస్తుంది. కేవలం సింగిల్ ఫొటోలే కాకుండా, గ్రూప్ ఫొటోలలో మన ఫేస్? ఉన్నా సరే, దాన్ని పక్కాగా గుర్తించి నేరుగా మన మొబైల్‌కే చేరవేస్తుంది.యోగించుకుంటున్నాయి. ఈ వినూత్న ప్రయోగానికి గానూ ఇటీవల జరిగిన ప్రతిష్టాత్మక ఇండియన్ వెడ్డింగ్ ఫొటోగ్రఫీ ఫెస్టివల్-2026లో, ఇన్నోవేషన్ కేటగిరీకి సంబంధించి 'చిత్రాలయ్' సంస్థ ఉత్తమ అవార్డును కైవసం చేసుకుంది.""చిత్రాలయ్' ద్వారా మన గోప్యతకు భంగం కలగదు. గూగుల్? డ్రైవ్?లో మన ఫొటోలను ఇతరులూ చూడొచ్చు. కానీ, 'చిత్రాలయ్'లో కచ్చితంగా మనం కనురెప్పలు కొడుతూ, ముఖాన్ని అటు, ఇటు కదిలిస్తూ సెల్ఫీ దిగాలి. అప్పుడే మన డేటా వస్తుంది. దీనివల్ల ఫొటో గ్రాఫర్లకూ శ్రమ తగ్గుతుంది. వారు ఇదివరకు తీసిన ఫొటోలను అన్నింటినీ గూగుల్ డ్రైవ్?లో అప్?లోడ్ చేసిన తర్వాత మనకు పంపించేవారు. కానీ ఈ టెక్నాలజీ ద్వారా ఇన్?స్టంట్?గా ఫొటోలు చేరవేయవచ్చు"

# పంతానికి పోతున్న అక్రమార్కులు

- ప్రజలు హెచ్చరిస్తున్న ఆగని నిర్మాణం.
- టౌన్ ప్లానింగ్ లో పనిచేస్తున్నది, రాజులా. ?

.. లేక అధికారులా. ?






**కూకట్ పల్లి : జూన్ 11 (పీపుల్స్ న్యూస్)**
కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని అడ్డగుట్ట సొసైటీ ప్రాంతంలో జరుగుతున్న ఓ బహుళ అంతస్తుల భవన నిర్మాణం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారిక అనుమతులు కేవలం గ్రౌండ్ ప్లస్ రెండు (+o2) అంతస్తుల వరకు మాత్రమే ఉన్నప్పటికీ, నిర్మాణదారుడు అదనంగా మరో మూడు అంతస్తులు నిర్మిస్తూ గ్రౌండ్ ప్లస్ ఐదు (+o5) అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.సర్వే నంబర్ 177, ఇంటి నంబర్ 2-22-311/ూ/1 వద్ద కొనసాగుతున్న ఈ నిర్మాణం రోజురోజుకూ ఎత్తుకు ఎదుగుతున్నా, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం మౌనంగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. నిర్మాణ అనుమతుల ఉల్లంఘనపై పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడం స్థానిక ప్రజల్లో ఆగ్రహానికి కారణమవుతోంది.

**నిబంధనలు కేవలం సామాన్యులకేనా..?**
చిన్నపాటి నిర్మాణాలకు సైతం అధికారులు నోటీసులు జారీ చేస్తుంటే, ఇంత పెద్ద ఎత్తున అదనపు అంతస్తుల నిర్మాణం జరుగుతున్నా చర్యలు లేకపోవడంపై స్థానికులు ప్రశ్నలు సంధిస్తున్నారు. కొందరు అధికారులు, నిర్మాణదారుల మధ్య కుమ్మక్కు కారణంగానే అక్రమ నిర్మాణం నిర్భయంగా కొనసాగుతోందని ఆరోపిస్తున్నారు.

**ప్రజల భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు**
అనుమతులకు మించి నిర్మించిన భవనాలు భవిష్యత్తులో భద్రతా సమస్యలకు దారితీయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిర్మాణ ప్రమాణాలు పాటించకపోతే భవనం స్థిరత్వంపై ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రభుత్వ ఖజానాకు నష్టం..?**
అదనపు అంతస్తుల నిర్మాణం ద్వారా ప్రభుత్వానికి చెల్లించాల్సిన వివిధ రుసుములు, అభివృద్ధి ఛార్జీలు, ఇతర ఫీజులను తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటువంటి అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి గణనీయమైన నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

**కార్మికుల ప్రాణాలకు రక్షణ ఎక్కడ..?**
భవన నిర్మాణ పనుల్లో నిమగ్నమైన కార్మికులకు కనీస భద్రతా పరికరాలు కూడా అందించడం లేదని స్థానికులు చెబుతున్నారు. హెల్మెట్లు, సేఫ్టీ బెల్టులు, రక్షణ వలలు లేకుండానే ఎత్తైన అంతస్తుల్లో పనులు కొనసాగుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోననే భయం నెలకొంది.

# దొంగతనం, మోసానికి పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

**- రూ. 70,000 నగదు, బంగారు పుస్తెలు, కారు స్వాధీనం.**







**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 11 (పీపుల్స్ న్యూస్):** ఇన్‌స్టాగ్రామ్/డేటింగ్ యాప్ ద్వారా మహిళలకు ఎర వేసి, ఉద్యోగాల ఆశ చూపి మోసాలకు , దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర కేటుగాళ్లను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల నుండి దొంగిలించబడిన బంగారు మంగళసూత్రం (పుస్తెలు, గుండ్లు), నగదు నేరానికి ఉపయోగించిన కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం.....ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, విశాఖపట్నం, సీతమ్మధార కు చెందిన కుడుముల పాండు రంగారావు అలియాస్ సన్నీ నాయుడు (32) , తమిళనాడు. వేలూరు జిల్లా, వాణియంబాడి , కృష్ణాపురం కు చెందిన పెరియన్నన్ అలియాస్ కుమార్ ఈ నెల 2వ తేదీన మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని కట్టేదాన్, పద్మశాలీపురానికి చెందిన జెట్ల శ్రీవాణి అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారం రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్ / ఈజ్ యాప్ ద్వారా 'పాండురంగారావు' అనే వ్యక్తితో ఆమెకు పరిచయం ఏర్పడింది. తాను ఒక ప్రముఖ ఫిల్మ్ ప్రొడ్యూసర్ కొడుకునని, ఫైనాన్స్ వ్యాపారాలకు మేనేజింగ్ డైరెక్టర్ అని పరిచయం చేసుకున్న నిందితుడు, ఆమెకు తమ కంపెనీలో మంచి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. ఈ క్రమంలో జూన్ 1న తనకు అత్యవసరంగా డబ్బు కావాలని అడగడంతో బాధితురాలు రూ. 7,500/- పంపింది. మరుసటి రోజు (జూన్ 2) నిందితుడు ఆమెను కలవడానికి కట్టేదాన్ లోని ఆమె ఇంటికి వచ్చాడు. ఇంట్లో కూర్చుని ఉద్యోగ విషయాల గురించి కాసేపు మాట్లాడిన అనంతరం, బాధితురాలు అతనికి తాగడానికి నీళ్లు ఇచ్చింది. ఆమె నీళ్లు తేవడానికి వెళ్లిన సమయంలో.. అద్దం ముందు ఉంచిన బాధితురాలి బంగారు మంగళ సూత్రాన్ని నిందితుడు గుట్టుచప్పుడు కాకుండా దొంగిలించి, అక్కడి నుండి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అందిన నమ్మకమైన సమాచారం , లభించిన సాంకేతిక ఆధారాల సహాయంతో కుడుముల పాండురంగారావు అలియాస్ సన్నీ నాయుడు (32) , తమిళనాడు. వేలూరు జిల్లా, వాణియంబాడి , కృష్ణాపురం కు చెందిన పెరియన్నన్ అలియాస్ కుమార్ మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు నిందితులు లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 2 బంగారు పుస్తెలు, 2 బంగారు గుండ్లు (మంగళసూత్రం). ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు: 2 బంగారు పుస్తెలు, 2 బంగారు గుండ్లు (మంగళ సూత్రం).రూ. 70,000/- నెట్ క్యాష్, టయోటా ఎటియోస్ కారు (రిజిస్ట్రేషన్ నం: కెఎ 52 బీ 9241, మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ గోల్డ్ లోన్ రశీదు, 2 వివో మొబైల్ ఫోన్లు, 1 వన్‌ప్లస్ మొబైల్ ఫోన్, ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ ఏటీఎం కార్డ్, ఇండియన్ బ్యాంక్ రూపే డెబిట్ కార్డ్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించి, సాంకేతిక ఆధారాల ద్వారా అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేసి, చోరీ సొత్తును రికవరీ చేసిన చంద్రాయణగుట్ట ఏసిపి ఎ. సుధాకర్, మైలార్‌దేవ్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ, డిఐ మక్సూద్ అలీ , క్రైమ్ విభాగానికి చెందిన సిబ్బందిని రాజేంద్రనగర్ జోన్ డిసిపి ఎస్. శ్రీనివాస్, ప్రత్యేకంగా అభినందించారు.

# హిల్ రిడ్జ్ విల్లాస్‌లో చోరికి పాల్పడిన నేపాలీ గ్యాంగ్ రిమాండ్.
















**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 11 (పీపుల్స్ న్యూస్) :** గచ్చిబౌలిలోని హిల్ రిడ్జ్ విల్లాస్‌లో చోరికి పాల్పడిన నేపాలీ గ్యాంగ్ ను గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. వివరాల ప్రకారం. నేపాల్ దేశం, కర్నాలి ప్రావిన్స్ , కైలాలి జిల్లా, ఆర్.ఎం. మోహన్యాల్ కు చెందిన కమల్ షాహి(32) , అదే దేశానికి చెందిన విమలా షాహి ఏ బిమలా షాహి, కమల్ షాహి , కల్పనా షాహి(26 ) లు గచ్చిబౌలిలోని హిల్ రిడ్జ్ విల్లాస్‌లో ఉన్న ఒక విల్లాలో, అందులో నివసించేవారు లేని సమయంలో ఒక నేపాలీ దంపతులు దొంగతనానికి పాల్పడ్డారు. ఆ విల్లాలో నివసిస్తున్న వృద్ధ దంపతులు ఈ నెల 7వ తేదిన సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి చూడగా, ఒక చిన్న విగ్రహానికి అలంకరించిన బంగారు గొలుసు కనిపించకుండా పోయింది. వారి ఫిర్యాదు ఆధారంగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 8న సాయంత్రం, వారి కుమారుడు ఇంటికి తిరిగి వచ్చి, తన వద్ద ఉన్న తాళం చెవితో ఒక లాకర్‌ను తెరిచాడు. తనిఖీ చేయగా, లాకర్ నుండి సుమారు 7--8 కిలోగ్రాముల బంగారు ఆభరణాలు , దాదాపు 1.5 కిలోగ్రాముల వెండి ఆభరణాలు కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. ఈ సమాచారం అందిన వెంటనే, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ , క్రైమ్ టీమ్‌లు , స్థానిక పోలీసులను రంగంలోకి దించారు. పలు బృందాలు అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలపై పనిచేసి, నిందితుల కదలికలను విజయవంతంగా గుర్తించాయి. ఉత్తర ప్రదేశ్, బీహార్ , ఉత్తరాఖండ్‌లకు ఆరు పోలీసు బృందాలను పంపారు. అనుమానితుల వివరాలు , ఫోటోలను ఆయా రాష్ట్ర పోలీసు అధికారులతో పంచుకుని, వారి సహాయం కోరడం జరిగింది. నేపాలీ నేర ముఠాలను గుర్తించడం కోసం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ నాయకత్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం కూడా ఈ దర్యాప్తులో తమ మద్దతును అందించింది. ఈ నెల 9న గచ్చిబౌలి పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి. నరేష్ తన బృందంతో కలిసి, రాంపూర్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సుమేంద్ర మీనా, బిలాస్‌పూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ జీత్ సింగ్ వారి బృందం సహాయంతో, ఉత్తర ప్రదేశ్‌లోని రాంపూర్ జిల్లాలో బిలాస్‌పూర్ రోడ్డుపై ముగ్గురు నిందితులను విజయవంతంగా పట్టుకున్నారు. దొంగిలించబడిన ఆస్తి మొత్తం చెక్కుచెదరకుండా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేయబడిన నిందితులు విలాసవంతమైన విల్లాలలో నివసించే ఉన్నత వృత్తి నిపుణులను లక్ష్యంగా చేసుకుని, వారి ఇళ్లలోకి పనివాళ్లను చేర్చుకుని, ఇంట్లో ఎవరూ లేని సమయంలో అవకాశంగా ఇంటి తలుపులు, లాకర్లు పగలగొట్టి బంగారం, నగదు, ఇతర విలువైన వస్తువులను దొంగిలించడం నిందితుడి ప్రధాన పద్ధతి. పరారీలో ఉన్న నిందితుడు సురేష్ అలియాస్ సూరజ్, నేపాల్ దేశస్థుడు. ఇతను నేపాల్ నుండి వ్యక్తులను హైదరాబాద్‌కు తీసుకువచ్చి, ఖరీదైన విల్లాలు, ఇళ్లలో పనివాళ్లుగా పెడతాడు. తాను నియమించిన పనివాళ్ల ద్వారా, ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరూ లేని సమయాల గురించి సమాచారం సేకరించి, ఆ సమాచారం ఆధారంగా దొంగతనాలకు పాల్పడతాడు. అదే విధంగా, ప్రస్తుత నేరంలో, కరణ్ బిశ్వ కర్మ సహాయంతో, సురేష్ అలియాస్ సూరజ్ హిల్ రిడ్జ్ విల్లాస్‌లోని విల్లా నెం. 73లో పనివాళ్లను పెట్టి, ఆ ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డాడు. నిందితులను స్థానిక కోర్టులో హాజరుపరుస్తున్నారు, ట్రాన్సిట్ వారెంట్‌పై వారిని హైదరాబాద్‌కు తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. విచారణలో, లాకర్ పక్కన ఉన్న తాళంచెవిని గుర్తించి, దానిని తెరిచి, నగలన్నీ తీసివేసి, లాకర్‌కు తిరిగి తాళం వేసి, పారిపోయే ముందు తాళంచెవిని తీసుకున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు. హిల్ రిడ్జ్ విల్లాస్‌లో జరిగిన భారీ దొంగతనం కేసును వేగంగా ఛేదించడంలో , దొంగిలించబడిన ఆస్తిని పూర్తిగా స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులను, సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్ అభినందించారు. ప్రత్యేక బృందాలు, క్రైమ్ బృందాలు, సాంకేతిక సిబ్బంది మరియు స్థానిక పోలీసుల సమన్వయ ప్రయత్నాల వల్ల తక్కువ సమయంలోనే కేసును విజయవంతంగా ఛేదించడం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. నిందితులను పట్టుకోవడంలో మరియు దొంగిలించబడిన మొత్తం ఆస్తిని స్వాధీనం చేసుకోవడంలో వారు చేసిన అద్భుతమైన కృషికి గుర్తింపుగా, ఈ దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందికి కమిషనర్ నగదు బహుమతులు ప్రకటించారు. శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సి. శ్రీనివాస్, మార్గదర్శకత్వంలో, శేరిలింగంపల్లి జోన్ అదనపు డిసిపి ఎన్. ఉదయ్ రెడ్డి, ఏసిపి కళింగరావు, గచ్చిబౌలి ఎస్‌హెచ్‌ఓ బాలరాజు, గచ్చిబౌలి పిఎస్ డిఐ నరేష్, గచ్చిబౌలి పిఎస్ క్రైమ్ టీమ్/సిబ్బంది యొక్క చురుకైన పర్యవేక్షణ కృషితో ఈ కేసు ఛేదించారు. నిందితుల నుంచి ? సుమారు 7 కిలోల 837 గ్రాముల బంగారం, సుమారు 1361 గ్రాముల వెండి వస్తువులు, ? రూ. 33,170/- నగదు, ? వారి నుంచి 2 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు.

# హత్య కేసును గంట వ్యవధిలో ఛేదించిన మల్కాజ్‌గిరి పోలీసులు

## నిందితుడి అరెస్టు; తుపాకీ, తూటాలు, ఆయుధాలు స్వాధీనం




**మల్కాజ్గిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 11 (పీపుల్స్ న్యూస్)** : ఓ హత్య కేసును మల్కాజ్‌గిరి పోలీసులు విజయవంతంగా ఛేదించి, ఈ నేరంలో ప్రధాన నిందితుడిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.....



గడ్డం సంతోష్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ నెల 10న మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక హత్య కేసు నమోదైంది. దర్యాప్తులో భాగంగా పోలీసులు విచారణ జరిపారు. విచారణలో భాగంగా నిందితుడు ధమర అరుణ్ కుమార్ (48) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. హరిందర్ సింగ్ ఏ హర్భజన్ సింగ్ , హైదరాబాద్, యాకుత్‌పురా , . దారాబ్ జంగ్ లేన్ కు చెందిన మీర్ ముజమ్మిల్ అలీ ఖాన్ (23) లు గడ్డం సంతోష్ యాదవ్(46) అక్క అయిన నిషారాణిని ధమర అరుణ్ కుమార్ వివాహం చేసుకున్నాడని, నిందితుడు మృతురాలి విశ్వసనీయతను తరచుగా అనుమానించి, ఆమెను శారీరకంగా, మానసికంగా వేధించాడు. దీని కారణంగా ఆమె పలుమార్లు మెదక్ జిల్లా, నర్సాపూర్‌లోని తన బంధువుల నివాసంలో ఆశ్రయం పొందింది. నిందితుడు గతంలో తుపాకీ కలిగి ఉన్నందుకు అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లోని కేసులో ప్రమేయం కలిగి ఉన్నాడని, జ్యుడిషియల్ కస్టడీకి రిమాండ్ చేయబడ్డాడని కూడా తేలింది. విడుదలైన తర్వాత, అతను మృతురాలిని మల్కాజ్‌గిరిలోని మారుతి నగర్‌లో ఉన్న తన నివాసానికి తిరిగి తీసుకువచ్చాడు. ఇటీవలి రోజుల్లో వైవాహిక వివాదాలు తీవ్రతరం కావడంతో, నిందితుడు ఈ నెల 10న ఉదయం 04:30 గంటలకు వారి నివాసంలో నిషారాణిని తుపాకీతో కాల్చి చంపాడని ఆరోపణలు ఉన్నాయి. సాంకేతిక ఆధారాలు, ఇతర క్లూల ఆధారంగా వేగంగా స్పందించిన మల్కాజ్‌గిరి పోలీసులు నిందితుడిని పట్టుకుని, ఈ ఆపరేషన్‌లో, పోలీసులు ఒక నాటు తుపాకీ, తూటాలు, కత్తులు మరియు నేరానికి సంబంధించిన ఇతర నేరారోపణ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించడంలో పాలుపంచుకున్న పోలీసు అధికారులు మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి నాయకత్వంలో, మల్కాజ్‌గిరి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, సి. శ్రీధర్, మరియు మల్కాజ్‌గిరి జోన్ అదనపు డీసీపీ రామ్ కుమార్ ల మార్గదర్శకత్వంలో, మల్కాజ్‌గిరి డివిజన్ ఏసీపీ వి. యాదగిరి రెడ్డి పర్యవేక్షణలో, మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. సత్యనారాయణ, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సి. శ్రీను, వారితో పాటు ఏఎస్ఐ బి. సుబ్బరాజు, హెచ్‌సీ బి. శ్రీనివాస్, పీసీలు ఎస్. ఎల్లాస్వామి ఎం. షానూర్ బాబు, మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇతర సిబ్బంది ఈ కేసును ఛేదించారు.

## హిల్ రిడ్జ్ విల్లాస్‌లో చోరికి పాల్పడిన నేపాలీ గ్యాంగ్ రిమాండ్

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 11 (పీపుల్స్ న్యూస్) :** గచ్చిబౌలిలోని హిల్ రిడ్జ్ విల్లాస్‌లో చోరికి పాల్పడిన నేపాలీ గ్యాంగ్ ను గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. వివరాల ప్రకారం............ నేపాల్ దేశం, కర్నాలి ప్రావిన్స్ , కైలాలి జిల్లా, ఆర్.ఎం. మోహన్యాల్ కు చెందిన కమల్ షాహి(32) , అదే దేశానికి చెందిన విమలా షాహి ఏ బిమలా షాహి, కమల్ షాహి , కల్పనా షాహి(26 ) లు గచ్చిబౌలిలోని హిల్ రిడ్జ్ విల్లాస్‌లో ఉన్న ఒక విల్లాలో, అందులో నివసించేవారు లేని సమయంలో ఒక నేపాలీ దంపతులు దొంగతనానికి పాల్పడ్డారు. ఆ విల్లాలో నివసిస్తున్న వృద్ధ దంపతులు ఈ నెల 7వ తేదిన సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి చూడగా, ఒక చిన్న విగ్రహానికి అలంకరించిన బంగారు గొలుసు కనిపించకుండా పోయింది. వారి ఫిర్యాదు ఆధారంగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 8న సాయంత్రం, వారి కుమారుడు ఇంటికి తిరిగి వచ్చి, తన వద్ద ఉన్న తాళం చెవితో ఒక లాకర్‌ను తెరిచాడు. తనిఖీ చేయగా, లాకర్ నుండి సుమారు 7--8 కిలోగ్రాముల బంగారు ఆభరణాలు , దాదాపు 1.5 కిలోగ్రాముల వెండి ఆభరణాలు కనిపించకుండా పోయినట్లు గుర్తించారు. ఈ సమాచారం అందిన వెంటనే, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ , క్రైమ్ టీమ్‌లు , స్థానిక పోలీసులను రంగంలోకి దించారు. పలు బృందాలు అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలపై పనిచేసి, నిందితుల కదలికలను విజయవంతంగా గుర్తించాయి. ఉత్తర ప్రదేశ్, బీహార్ , ఉత్తరాఖండ్‌లకు ఆరు పోలీసు బృందాలను పంపారు. అనుమానితుల వివరాలు , ఫోటోలను ఆయా రాష్ట్ర పోలీసు అధికారులతో పంచుకుని, వారి సహాయం కోరడం జరిగింది. నేపాలీ నేర ముఠాలను గుర్తించడం కోసం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ నాయకత్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం కూడా ఈ దర్యాప్తులో తమ మద్దతును అందించింది. ఈ నెల 9న గచ్చిబౌలి పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి. నరేష్ తన బృందంతో కలిసి, రాంపూర్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సుమేంద్ర మీనా, బిలాస్‌పూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ జీత్ సింగ్ వారి బృందం సహాయంతో, ఉత్తర ప్రదేశ్‌లోని రాంపూర్ జిల్లాలో బిలాస్‌పూర్ రోడ్డుపై ముగ్గురు నిందితులను విజయవంతంగా పట్టుకున్నారు. దొంగిలించబడిన ఆస్తి మొత్తం చెక్కుచెదరకుండా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేయబడిన నిందితులు విలాసవంతమైన విల్లాలలో నివసించే ఉన్నత వృత్తి నిపుణులను లక్ష్యంగా చేసుకుని, వారి ఇళ్లలోకి పనివాళ్లను చేర్చుకుని, ఇంట్లో ఎవరూ లేని సమయంలో అవకాశంగా ఇంటి తలుపులు, లాకర్లు పగలగొట్టి బంగారం, నగదు, ఇతర విలువైన వస్తువులను దొంగిలించడం నిందితుడి ప్రధాన పద్ధతి. పరారీలో ఉన్న నిందితుడు సురేష్ అలియాస్ సూరజ్, నేపాల్ దేశస్థుడు. ఇతను నేపాల్ నుండి వ్యక్తులను హైదరాబాద్‌కు తీసుకువచ్చి, ఖరీదైన విల్లాలు, ఇళ్లలో పనివాళ్లుగా పెడతాడు. తాను నియమించిన పనివాళ్ల ద్వారా, ఇంట్లో కుటుంబ సభ్యులు ఎవరూ లేని సమయాల గురించి సమాచారం సేకరించి, ఆ సమాచారం ఆధారంగా దొంగతనాలకు పాల్పడతాడు. అదే విధంగా, ప్రస్తుత నేరంలో, కరణ్ బిశ్వ కర్మ సహాయంతో, సురేష్ అలియాస్ సూరజ్ హిల్ రిడ్జ్ విల్లాస్‌లోని విల్లా నెం. 73లో పనివాళ్లను పెట్టి, ఆ ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డాడు. నిందితులను స్థానిక కోర్టులో హాజరుపరుస్తున్నారు, ట్రాన్సిట్ వారెంట్‌పై వారిని హైదరాబాద్‌కు తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. విచారణలో, లాకర్ పక్కన ఉన్న తాళంచెవిని గుర్తించి, దానిని తెరిచి, నగలన్నీ తీసివేసి, లాకర్‌కు తిరిగి తాళం వేసి, పారిపోయే ముందు తాళంచెవిని తీసుకున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు. హిల్ రిడ్జ్ విల్లాస్‌లో జరిగిన భారీ దొంగతనం కేసును వేగంగా ఛేదించడంలో , దొంగిలించబడిన ఆస్తిని పూర్తిగా స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులను, సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్ అభినందించారు. ప్రత్యేక బృందాలు, క్రైమ్ బృందాలు, సాంకేతిక సిబ్బంది మరియు స్థానిక పోలీసుల సమన్వయ ప్రయత్నాల వల్ల తక్కువ సమయంలోనే కేసును విజయవంతంగా ఛేదించడం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. నిందితులను పట్టుకోవడంలో మరియు దొంగిలించబడిన మొత్తం ఆస్తిని స్వాధీనం చేసుకోవడంలో వారు చేసిన అద్భుతమైన కృషికి గుర్తింపుగా, ఈ దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందికి కమిషనర్ నగదు బహుమతులు ప్రకటించారు. శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సి. శ్రీనివాస్, మార్గదర్శకత్వంలో, శేరిలింగంపల్లి జోన్ అదనపు డిసిపి ఎన్. ఉదయ్ రెడ్డి, ఏసిపి కళింగరావు, గచ్చిబౌలి ఎస్‌హెచ్‌ఓ బాలరాజు, గచ్చిబౌలి పిఎస్ డిఐ నరేష్, గచ్చిబౌలి పిఎస్ క్రైమ్ టీమ్/సిబ్బంది యొక్క చురుకైన పర్యవేక్షణ కృషితో ఈ కేసు ఛేదించారు. నిందితుల నుంచి ? సుమారు 7 కిలోల 837 గ్రాముల బంగారం, సుమారు 1361 గ్రాముల వెండి వస్తువులు, ? రూ. 33,170/- నగదు, ? వారి నుంచి 2 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు.

# హైదరాబాద్ వాసులకు అలర్ట్.. నిలిచిపోయిన తాగునీటి సరఫరా..

**హైదరాబాద్:** భాగ్యనగర వాసులకు హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (ఎవీఔూదీ) అధికారులు అలర్ట్ జారీ చేశారు. తాగునీటిని సరఫరా చేసే మంజీరా ఫేజ్-2 ప్రధాన పైప్‌లైన్‌కు భారీ లీకేజీ ఏర్పడినట్లు తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం రుద్రారం సమీపంలో లీకేజీ గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు నగరవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడినట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఆర్.సి.పురం, అశోక్‌నగర్, జ్యోతినగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనాగూడ, మియాపూర్, బీరంగూడ ప్రాంతాలకు నీటి సరఫరాలో సమస్యలు తలెత్తినట్లు తెలిపారు. అలాగే అమీన్‌పూర్, భాగ్యనగర్ కాలనీ, ఎర్రగడ్డ, ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట్, కేపీహెచ్‌బీ కాలనీ, కూకట్‌పల్లి, ప్రగతినగర్ తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. అయితే, మరమ్మతు



పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జలమండలి అధికారులు చెబు తున్నారు. లీకేజీ కారణంగా సరఫరాలో అంతరాయం ఏర్పడిన ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని హెఎమ్‌డబ్ల్యూఎస్‌ఎస్‌బీ ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. పరిస్థితి దృష్ట్యా ప్రజలు సహకరించాలని, అవసరమైతే ట్యాంకర్ల కోసం సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.

శుక్రవారం,
జూన్ 12, 2026
పీపుల్స్ న్యూస్ దినపత్రిక




# సీజైన భవనానికి రంగులు..!

- అద్దెకు ఇచ్చేందుకు సిద్ధపడుతున్న భవనం.
- అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం.

**కూకట్ పల్లి : జూన్ 11 (పీపుల్స్ న్యూస్)** నగరంలోని మూసాపేట సర్కిల్-53 పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. మోతీనగర్ ఎక్స్టెన్షన్ ప్రాంతంలో నిర్మాణ నిబంధనలను ఉల్లంఘిస్తూ చేపట్టిన ఓ బహుళ అంతస్తుల భవనం ప్రస్తుతం స్థానిక ప్రజల ఆందోళనకు కేంద్రబిందువుగా మారింది. అనుమతులకు మించి అంతస్తులు నిర్మించడమే కాకుండా, అధికారుల చర్యలను సైతం లెక్కచేయకుండా పనులు కొనసాగుతు న్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానికుల వివరాల ప్రకారం, మొదట పరిమిత అనుమతులతో ప్రారంభమైన ఈ నిర్మాణం క్రమంగా విస్తరిస్తూ జీం5 అంతస్తులు, అదనంగా పెంట్‌హౌస్ వరకు చేరుకుంది. నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించిన టౌన్ ప్లానింగ్ అధికా రులు ఇటీవల భవనాన్ని సీజ్ చేసి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం తో పాటు నిర్మాణ కార్యకలాపాలను నిలిపివేయాలని ఆదేశించారు.అయితే అధికారుల చర్యలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. సీజ్ చేసిన కొద్ది రోజులకే భవన యజమాని హెచ్చరిక బోర్డులు, సీజ్ గుర్తులను తొలగించి తిరిగి నిర్మాణ పనులను ప్రారంభించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ పనులు యథావిధిగా కొనసాగుతున్నాయని చెబుతున్నారు.

**అధికారుల చర్యలపై అనుమానాలు**

సీజ్ చేసిన భవనంలో మళ్లీ నిర్మాణం కొనసాగుతున్నా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకసారి అధికారికంగా సీజ్ చేసిన నిర్మాణం తిరిగి ప్రారంభమైతే దానిని అడ్డుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని, కానీ ఇక్కడ అలాంటి చర్యలు కనిపించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.ఇదిలా ఉండగా, నిర్మాణ యజమాని కొందరు అధికారులకు ముడుపులు ఇచ్చినట్లు తన సన్నిహితుల వద్ద పేర్కొన్నాడనే ప్రచారం కూడా స్థానికంగా



చర్చనీయాంశంగా మారింది. ఈ ఆరోపణల్లో ఎంతవరకు నిజం ఉందో తెలియాల్సి ఉన్నప్పటికీ, ప్రజల్లో మాత్రం అధికారుల పనితీరుపై అనుమానాలు మరింత పెరుగుతున్నాయి.

**పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు**



మూసాపేట సర్కిల్ పరిధిలో ఇటీవలి కాలంలో అక్రమ నిర్మాణాల సంఖ్య పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. చిన్న స్థలాల్లో అధిక అంతస్తులు నిర్మించడం, పార్కింగ్ నిబంధనలను పట్టించుకోకపోవడం, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలను విస్మరించడం వంటి అంశాలు సాధారణంగా మారాయని వారు ఆరోపిస్తున్నారు.అధిక అద్దె ఆదాయం కోసం నిర్మాణదారులు నిబంధనలను పక్కనపెట్టి భవనాలు నిర్మిస్తుండగా, వాటిని నియంత్రించాల్సిన అధికారులు మాత్రం సమర్థవంతంగా వ్యవహరించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?**

అక్రమ నిర్మాణాల నేపథ్యంలో భవిష్యత్తులో జరిగే ప్రమాదాలపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవనం కూలిపోవడం, అగ్నిప్రమాదాలు సంభవించడం లేదా ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తితే అందుకు బాధ్యత ఎవరు వహిస్తారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణం చేపట్టిన యజమానిదే బాధ్యతా? లేక అక్రమాలను గుర్తించిన తర్వాత కూడా కఠిన చర్యలు తీసుకోని అధికారులదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఏర్పడకముందే ప్రభుత్వం, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**మౌలిక సదుపాయాలపై ఒత్తిడి**

అక్రమ నిర్మాణాల వల్ల ప్రాంతంలోని తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రహదారులు మరియు పార్కింగ్ సౌకర్యాలపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. జనాభా పెరుగుదలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందకపోతే భవిష్యత్తులో మరిన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, అక్రమాలకు పాల్పడిన నిర్మాణదారులతో పాటు విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

---



# నామినేషన్ తిరస్కరణ వ్యవహారం

- సుప్రీం కోర్టులో మీనాక్ష నటరాజన్ పిటిషన్
- నేడు విచారణ చేస్తామని చెప్పిన సుప్రీం

**న్యూఢిల్లీ,జూన్11:** మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ రాజ్యసభకు దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురైన క్రమంలో.. ఈ అంశంపై తక్షణమే విచారణ చేపట్టాలని మీనాక్షి గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. మీనాక్షీ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదిస్తున్నారు. తప్పుడు రీతిలో మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. కానీ రాజ్యసభ ఎన్నిక పక్రియ ముగిసిన తర్వాతే ఎలక్షన్ పిటీషన్ నమోదు చేయాలని మీనాక్షికి సుప్రీంకోర్టు చెప్పినట్లు తెలుస్తోంది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణకు ఆమోదించింది. మధ్యప్రదేశ్‌లో మూడు రాజ్యసభ సీట్ల కోసం జూన్ 18వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అయితే మంగళవారం అనూహ్య పరిణామం చోటుచేసుకున్నది. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అరవింద్ శర్మ అకస్మాత్తుగా మీనాక్షీ నటరాజన్ పిటీషన్‌ను తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి జలక్ తగిలింది. మీనాక్షి అసంపూర్ణంగా డాక్యుమెంట్లు సమర్పించినట్లు అరవింద్ శర్మ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. తనపై కోర్టు కేసు ఉన్న విషయాన్ని ఆమె ఫామ్ 26లో పొందుపరచలేదని ఆర్వో తెలిపారు.2025 అక్టోబర్‌లో హైదరాబాద్ కోర్టుకు నోటీసుకు నటరాజన్ స్పందించారని, కానీ ఫామ్ 26లో ఈ విషయాన్ని చెప్పలేదని రిటర్నింగ్ ఆఫీసర్ తెలిపారు. తెలంగాణలో మీనాక్షీపై కేసు నమోదు అయ్యిందని బీజేపీ అభ్యర్థి మహేశ్ కేవత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జూన్ 8వ తేదీన నామినేషన్ ఫైలింగ్‌కు చివరి తేది. మంగళవారం రోజున ఆ పేపర్లను స్క్రూటినీ చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నాటరాజన్ తన నామినేషన్‌ను తిరస్కరించినందుకు సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని ఆమె కోర్టును కోరారు. శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరపనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. రాజ్యసభ ఎన్నికలు జూన్ 18న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ జూన్ 9వ తేదీన నామినేషన్ దాఖలు చేశారు. మీనాక్షి నటరాజన్ ప్రస్తుతం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) నుంచి తెలంగాణ ఇన్‌ఛార్జీగా ఉన్నారు.

# కవిత టీఆర్ఎస్ పార్టీకి చిక్కులు

### పార్టీ గుర్తింపుపై ఇసికి అభ్యంతరాలు

**న్యూఢిల్లీ,జూన్11:** ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' టిఆర్ఎస్ పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆర్ఎస్' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే ఈసీఐకి దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక కవిత పార్టీ పేరుపై భారత్ రాష్ట్ర సమితి కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 'టిఆర్ఎస్ అనే పేరు తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని పేర్కొంటూ ఆ పేరును ఇతరులకు కేటాయించవద్దని ఈసీఐకి అధికారిక ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటనపై కూడా పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. టిఆర్ఎస్ పేరును కేటాయించడంపై దాదాపు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి అందినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే '፦ఖా' పేరుతో నమోదైన మరికొన్ని రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో రాజకీయ పార్టీ కూడా టిఆర్ఎస్ పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు కవిత ప్రతినిధుల బృందం కూడా ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. భారీ సంఖ్యలో అభ్యంతరాలు వ్యక్తమవుతుండటంతో కవిత కొత్త రాజకీయ పార్టీకి 'టీఆర్ఎస్' పేరు దక్కుతుందా లేదా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.



# ఒమన్ తీరంలో భారతీయ నౌకపై దాడి ఘటన

- కాల్పుల్లో ముగ్గురు నావికుల మృతి: ధృవీకరించిన మంత్రి



**న్యూఢిల్లీ,జూన్11:** ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న సెటెబె వాణిజ్య నౌకపై అమెరికా జరిపిన దాడి కలకలం సృష్టించింది. దాడి సమయంలో నౌకలో 24 మంది భారతీయ సిబ్బంది ఉండగా.. వారిలో ముగ్గురు నావికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని షిప్పింగ్ మినిస్టర్ సర్బానంద సోనోవాల్ ధ్రువీకరించారు. ఇది విషాదకరమైన ఘటన అని, ఆ ముగ్గురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. మృతులను డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజిన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా, చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేశ్‌గా గుర్తించారు. సురేశ్ తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. తమ దిగ్బంధనాన్ని ఉల్లంఘిస్తూ ఇరాన్ నుంచి చమురు రవాణా చేసేందుకు ప్రయత్నించినందుకే ట్యాంకర్‌పై కాల్పులు జరిపామని అమెరికా సైన్యం తెలిపింది. ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా చర్యపై ఆగ్రహం వ్యక్తంజేసింది. పశ్చిమాసియాలో వాణిజ్య నౌకలు, పౌర మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఆపేయాలని... అంతర్జాతీయ జలమార్గాల్లో రవాణా స్వేచ్ఛగా జరగాలని పేర్కొంది. అంతేగాకుండా దిల్లీలో అమెరికా దౌత్యాధికారి జేసన్ మీక్స్‌ను పిలిపించి తీవ్ర నిరసన తెలిపింది. 24 మంది భారతీయులున్న మరో నౌకపై ఒమన్ తీరంలో అమెరికా నౌకాదళం మూడు రోజుల కిందట దాడి చేసిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా.. భారతీయ సిబ్బంది ఉన్న మరో నౌకపై తాజాగా దాడి జరిగింది. ఒమన్ తీరంలో ఆ నౌకపై అమెరికా మిలిటరీ దాడి చేసింది. వారంరోజుల వ్యవధిలో భారతీయ సిబ్బంది ఉన్న నౌకలపై అమెరికా దాడి చేయడం ఇది మూడోసారి కావడం గమనార్హం. తాజా ఘటనను ఒమన్‌లోని భారత ఎంబసీ వెల్లడించింది. ఈ రోజు ఉదయం ఒమన్‌లోని షినాస్ పోర్టు సమీపంలో నౌకపై దాడి జరిగింది. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాం. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాం అని పేర్కొంది. ఈ నౌక పేరు జలవిహార్‌గా తెలుస్తోంది.


# వృద్ధాప్యంలో పురుషులకు వచ్చే సమస్యలకు

# టెస్టోస్టిరాన్ తక్కువగా ఉండడమే కారణమా

పురుషుల్లో ఉండే హార్మోన్లల్లో టెస్టోస్టిరాన్ ఒకటి. పురుషుల ఆరోగ్యం గురించి మాట్లాడినప్పుడు టెస్టోస్టెరాన్ హార్మోన్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తారు. బలం, శక్తి, కండరాల పెరుగుదల, పురుషత్వం వంటి అంశాలతో ఈ హార్మోన్‌ను అనుసంధానించడం సాధారణంగా జరుగుతుంది. వయసు పెరిగేకొద్దీ టెస్టోస్టెరాన్ స్థాయిలు తగ్గుతాయనే ఆందోళనతో చాలా మంది సప్లిమెంట్లు లేదా హార్మోన్ థెరపీల వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే టెస్టోస్టెరాన్ గురించి అనేక అపోహలు ఇప్పటికీ ప్రజల్లో ఉన్నాయి. వీటి కారణంగా కొందరు తమ మొత్తం ఆరోగ్యాన్ని పక్కనపెట్టి కేవలం హార్మోన్ స్థాయిలపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. టెస్టోస్టెరాన్ పురుషుల ఆరోగ్యానికి ముఖ్యమైన హార్మోన్ అయినప్పటికీ, అది మొత్తం ఆరోగ్య చిత్రంలో ఒక భాగం మాత్రమే. వయసు పెరిగేకొద్దీ దీని స్థాయిలు క్రమంగా తగ్గడం సహజ ప్రక్రియ. అయితే వృద్ధాప్యంలో కనిపించే ప్రతి లక్షణానికి టెస్టోస్టెరాన్ లోపమే కారణమని భావించడం సరైంది కాదు. అలాగే ప్రతి పురుషుడికి హార్మోన్ చికిత్స అవసరమవుతుందని కూడా అనుకోరాదు.

**ఒక్కసారిగా స్థాయిలు పడిపోతాయా..?**

టెస్టోస్టెరాన్ స్థాయిలు మధ్య వయసుకు చేరుకున్న వెంటనే ఒక్కసారిగా పడిపోతాయని చాలామంది భావిస్తారు. కానీ వాస్తవానికి ఈ హార్మోన్ స్థాయిలు నెమ్మదిగా తగ్గుతాయి. సాధారణంగా 30 నుంచి 40 ఏళ్ల తర్వాత ప్రతి ఏడాది సుమారు ఒక శాతం మేర తగ్గుదల కనిపిస్తుంది. ఈ మార్పు సహజమైనదే గానీ, అందరికీ లక్షణాలు కనిపిస్తాయని లేదా వైద్య చికిత్స అవసరమవుతుందని చెప్పలేం. చాలా మంది పురుషులు వృద్ధాప్య దశలో కూడా ఆరోగ్యకరమైన టెస్టోస్టెరాన్ స్థాయిలతో చురుకుగా జీవిస్తుంటారు. అలసట, శక్తి లోపం లేదా ఉత్సాహం తగ్గిపోవడం వంటి లక్షణాలను కూడా చాలామంది నేరుగా టెస్టోస్టెరాన్ లోపంతో అనుసంధానిస్తారు. అయితే ఈ లక్షణాలకు అనేక ఇతర కారణాలు ఉంటాయి. సరైన నిద్ర లేకపోవడం, దీర్ఘకాలిక ఒత్తిడి, ఊబకాయం, డిప్రెషన్, థైరాయిడ్ సమస్యలు, మధుమేహం, గుండె జబ్బులు లేదా



పోషకాహార లోపాలు కూడా అలసటకు కారణమవుతాయి. కాబట్టి సరైన పరీక్షలు చేయించుకోకుండా కేవలం టెస్టోస్టెరాన్‌ను కారణంగా భావించడం ఇతర ఆరోగ్య సమస్యలను గుర్తించడంలో ఆలస్యానికి దారి తీస్తుంది.

**టీఆర్‌టీ సంగతేంటి..**

ఇటీవలి కాలంలో టెస్టోస్టెరాన్ రీప్లేస్‌మెంట్ థెరపీ (టీఆర్‌టీ)పై ఆసక్తి పెరిగింది. దీనిని కొందరు యవ్వనాన్ని కాపాడే మార్గంగా భావిస్తున్నారు. అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇది యాంటీ-ఏజింగ్ చికిత్స కాదు. టెస్టోస్టెరాన్ స్థాయిలు వైద్యపరంగా తక్కువగా ఉండి, దాని కారణంగా జీవన నాణ్యత దెబ్బ తింటున్నప్పుడు మాత్రమే ఈ చికిత్సను పరిగణనలోకి తీసుకుంటారు. హార్మోన్ లోపం నిర్ధారణ కాకుండానే ఈ చికిత్సను తీసుకోవడం వల్ల ప్రయోజనం కంటే ప్రమాదాలే ఎక్కువగా ఉంటాయి. అధిక టెస్టోస్టెరాన్ అంటే మరింత ఆరోగ్యం అని కూడా చాలా మంది నమ్ముతారు. కానీ శరీరంలో టెస్టోస్టెరాన్ స్థాయిలు అధికంగా ఉండటం కూడా సమస్యలకు దారితీస్తుంది. హార్మోన్ సప్లిమెంట్లను అధికంగా ఉపయోగించడం వల్ల గుండె సంబంధిత సమస్యలు, నిద్రలో అంతరాయాలు, మొటిమలు, మానసిక స్థితి మార్పులు, సంతానోత్పత్తి సమస్యలు వంటి దుష్ప్రభావాలు తలెత్తే అవకాశం ఉంటుంది. అందుకే హార్మోన్ స్థాయిలు ఆరోగ్యకరమైన పరిధిలో ఉండటం అత్యంత ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు.

**ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం..**

టెస్టోస్టెరాన్ తగ్గుదల అనివార్యమని, దానిని మార్చలేమని భావించడం కూడా ఒక అపోహే. ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లు హార్మోన్ సమతుల్యతను ప్రభావితం చేస్తాయి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, బరువును నియంత్రణలో ఉంచడం, తగినంత నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, సమతుల్య ఆహారం తీసుకోవడం వంటి చర్యలు టెస్టోస్టెరాన్ స్థాయిలను ఆరోగ్యకరంగా ఉంచడంలో సహాయపడతాయి. మధుమేహం, ఊబకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. పురుషుల ఆరోగ్యం కేవలం ఒక హార్మోన్ స్థాయిపై ఆధారపడి ఉండదు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, రక్తపోటు, కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం, మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం, శారీరకంగా చురుకుగా ఉండడం వంటి అంశాలు దీర్ఘకాలిక ఆరోగ్యానికి ఎంతో అవసరం. కేవలం టెస్టోస్టెరాన్‌పై మాత్రమే దృష్టి పెట్టడం వల్ల ఇతర ముఖ్యమైన ఆరోగ్య ప్రమాదాలను గుర్తించకుండా పోయే అవకాశం ఉంటుంది.

**ఈ లక్షణాలు కనిపిస్తే..**

నిరంతర అలసట, లైంగిక ఆసక్తి తగ్గడం, మానసిక స్థితిలో మార్పులు, కండరాల బలం తగ్గిపోవడం, ఏకాగ్రత లోపించడం వంటి లక్షణాలు కనిపిస్తే వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. అయితే వాటికి కారణం టెస్టోస్టెరాన్ లోపమే అని స్వయంగా నిర్ణయించుకోకుండా వైద్యులను సంప్రదించడం అవసరం. సరైన పరీక్షల ద్వారా అసలు కారణాన్ని గుర్తించి అవసరమైన చికిత్స పొందడం ఉత్తమ మార్గం. టెస్టోస్టెరాన్ పురుషుల ఆరోగ్యానికి కీలకమైన హార్మోన్ అయినప్పటికీ, శక్తి, బలం లేదా ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి అదొక్కటే ప్రమాణం కాదు. దీర్ఘకాలిక ఆరోగ్యం, ఉత్సాహం, జీవన నాణ్యత కోసం ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమం తప్పని వైద్య పరీక్షలు, శారీరక-మానసిక ఆరోగ్యంపై సమగ్ర దృష్టి పెట్టడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

# వైద్య నిపుణులు, సిబ్బంది సంఖ్యను పెంచితే

# క్యాన్సర్‌ను ఎదుర్కోవచ్చు అధ్యయనంలో వెల్లడి



ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, క్యాన్సర్ చికిత్స అందించే వైద్య సిబ్బంది కొరత భవిష్యత్తులో పెద్ద సవాలుగా మారనుందని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. అయితే క్యాన్సర్ రంగంలో పనిచేసే వైద్యులు, నర్సులు, నిర్ధారణ నిపుణులు, ఇతర ఆరోగ్య సిబ్బంది సంఖ్యను సమగ్రంగా పెంచగలిగితే, అనేక దేశాల్లో క్యాన్సర్ మరణాలను గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని పరిశోధకులు పేర్కొంటున్నారు. ప్రతిష్ఠాత్మక వైద్య జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనాల ప్రకారం, ప్రపంచ క్యాన్సర్ వర్క్‌ఫోర్స్‌ను విస్తృతంగా పెంచడం ద్వారా 55 దేశాల్లో క్యాన్సర్ మరణాలను 50 శాతానికి పైగా తగ్గించవచ్చని అంచనా వేశారు. ముఖ్యంగా ఆఫ్రికా, మధ్య అమెరికా, దక్షిణ ఆసియా దేశాలు ఈ చర్యల వల్ల ఎక్కువ ప్రయోజనం పొందే అవకాశం ఉందని పరిశోధకులు తెలిపారు.

**నిపుణుల సంఖ్య పెరగాలి..**

క్యాన్సర్ చికిత్సలో శస్త్రచికిత్స నిపుణుల సంఖ్య పెరగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా మరణాల రేటు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా, ఓషియానియా ప్రాంతాల్లో దీని ప్రభావం మరింత స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొంది. అదే సమయంలో రేడియాలజీ, పాథాలజీ వంటి నిర్ధారణ, ఇమేజింగ్ రంగాల్లో నిపుణుల సంఖ్య పెంచడం ద్వారా మరింత పెద్ద స్థాయిలో మరణాల తగ్గుదల సాధ్యమవుతుందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. అధ్యయనం ప్రకారం 2050 నాటికి ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ సంరక్షణ రంగంలో సుమారు 100 మిలియన్ల మంది సిబ్బంది కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. ఇందులో అత్యధిక కొరత నర్సుల విషయంలో ఉండనుంది. సుమారు 65 మిలియన్ల నర్సుల కొరతతోపాటు రేడియాలజీ, పాథాలజీ వంటి నిర్ధారణ నిపుణుల కొరత కూడా తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా దేశాలు ఈ సమస్యను ఎక్కువగా ఎదుర్కొనే అవకాశం ఉందని పరిశోధకులు హెచ్చరించారు.

**భారీగా పెరుగుతున్న క్యాన్సర్ కేసుల సంఖ్య..**

కాగా ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ కేసుల సంఖ్య కూడా పెరుగుతుందని అంచనా వేశారు. 2050 నాటికి క్యాన్సర్ కేసులు సుమారు 21 శాతం పెరిగే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. ఈ భారాన్ని తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాలే ఎక్కువగా భరించాల్సి వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. క్యాన్సర్ రోగుల మనుగడ రేట్లను పరిశీలించినప్పుడు దేశాల మధ్య గణనీయమైన అసమానతలు కనిపిస్తున్నాయి. ఆఫ్రికాలో క్యాన్సర్ రోగుల జీవన శాతం అత్యల్పంగా ఉండగా, ఆసియాలో కూడా అది తక్కువగానే ఉంది. మరోవైపు ఉత్తర అమెరికా, ఓషియానియా దేశాల్లో క్యాన్సర్ రోగుల మనుగడ రేట్లు గణనీయంగా మెరుగ్గా నమోదయ్యాయి. ఈ వ్యత్యాసాలకు ప్రధాన కారణాల్లో ఒకటి శిక్షణ పొందిన వైద్య సిబ్బంది కొరతగా నివేదిక పేర్కొంది. సరైన నిర్ధారణ, సమయానికి చికిత్స, పరిశోధన సేవలు అందించడానికి తగిన నైపుణ్యం కలిగిన సిబ్బంది అవసరం. అయితే అనేక అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఈ వనరులు పరిమితంగా ఉండటం వల్ల క్యాన్సర్ చికిత్సలో అసమానతలు కొనసాగుతున్నాయి. అందుకే భవిష్యత్తులో పెరిగే క్యాన్సర్ కేసులను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే ఇప్పటి నుంచే సాంకేతికత, శిక్షణ, మానవ వనరుల అభివృద్ధిలో పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉంది. క్యాన్సర్ నిర్ధారణకు అవసరమైన ఇమేజింగ్ సేవల్లో ఉన్న లోటుపాట్లను గుర్తించి సరిదిద్దడం కూడా అత్యంత కీలకమని అధ్యయనం పేర్కొంది. సరైన నిర్ధారణ లేకపోతే సరైన చికిత్స అందించడం కష్టమవుతుందని పరిశోధకులు వివరించారు.

# వేప ఆకులే కాదుపండు కూడా ఔషధమే




వేప ఆకులే కాకుండా వేప పండు కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. దీనిని తినడం వల్ల శరీరానికి మేలు జరుగుతుందని చెబుతున్నారు. ఆయుర్వేద నిపుణులు తెలిపిన ప్రకారం.. వేప పండులో యాంటీబాక్టీరియల్, యాంటీఫంగల్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇవి శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడంలో, అలాగే రోగ నిరోధక శక్తిని పెంచడంలో సహాయ పడతాయి. సరైన మోతాదులో వాడితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**వేప పండు కూడా ఔషధమే!**


భారతదేశంలో వేపను సంప్రదాయంగా ఔషధ గుణాలున్న చెట్టుగా పరిగణిస్తారు. ఆయుర్వేదంలో వేప ఆకులు, బెరడు, పువ్వులు, విత్తనాలు వంటి భాగాలను వివిధ రోగాల చికిత్సకు ఉపయోగిస్తారు. అయితే వేప పండుకు కూడా ముఖ్యమైన ఔషధ గుణాలు ఉన్నాయని చాలామందికి తెలియదు. వేప పండు శరీరంలోని హానికరమైన బ్యాక్టీరియా, ఫంగస్ ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని భావిస్తారు. అందువల్ల చర్మ సమస్యలు, కొన్ని ఇన్ఫెక్షన్ల చికిత్సలో కూడా దీన్ని ఉపయోగిస్తారు. ఇది శరీరాన్ని అంతర్గతంగా శుభ్రపరచడంలో సహాయ పడుతుందని నిపుణులు అంటున్నారు.

**పరిమిత మోతాదులో మాత్రమే**

జీర్ణ వ్యవస్థకు కూడా వేప పండు మేలు చేస్తుందని చెబుతారు. కొన్ని కడుపు సమస్యలను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. అలాగే శరీర శుద్ధి ప్రక్రియను మెరుగుపరుస్తుంది. అయితే దీన్ని పరిమిత మోతాదులో మాత్రమే తీసుకోవాలి. వేప పండులోని యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కణాలకు కలిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. దీని వల్ల రోగనిరోధక శక్తి పెరిగి, కాలానుగుణ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. చర్మ ఆరోగ్యానికి కూడా వేప పండు ఉపయోగకరంగా ఉంటుంది. ఆయుర్వేద చికిత్సల్లో దీనిని కొన్ని చర్మ సమస్యలను తగ్గించడానికి ఉపయోగిస్తారు. అయితే, ఏ ఔషధ మొక్కనైనా లేదా దాని భాగాలను ఉపయోగించే ముందు నిపుణుల సలహా తీసుకోవడం అవసరం. ప్రతి వ్యక్తి శరీర పరిస్థితి భిన్నంగా ఉంటుంది కాబట్టి వైద్యుల సూచనతో మాత్రమే వాడటం మంచిది.

# హెడ్‌ఫోన్సా, ఇయర్‌బడ్సా

# చెవులకు ఏది మేలు




ఖాళీగా ఉన్నా, జర్నీ చేయాల్సి వచ్చినా లేదా ఆన్‌లైన్ సమావేశాలకు హాజరవ్వాలన్నా దాదాపుగా చాలామంది హెడ్‌ఫోన్స్ లేదా ఇయంబడ్స్‌ను వాడేస్తున్నారు. కానీ మనం ఎంతగానో ఇష్టపడే ఈ పరికరాలు మన వినికిడి శక్తిని ఎంతమేర ప్రభావితం చేస్తాయో మీరెప్పుడైనా ఆలోచించారా హెడ్‌ఫోన్స్ అయినా, ఇయర్‌బడ్స్ అయినా.. సక్రమంగా వాడితేనే వాటివల్ల ఎదురయ్యే దుష్ప్రభవాల నుంచి బయటపడవచ్చు. వీటి ఉపయోగంలో ఏమాత్రం ఉదాసీనంగా వ్యవహరించినా.. అవి వినికిడి శక్తిపై ప్రభావం చూపుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ఇయర్‌బడ్స్:**

ఇయర్‌బడ్స్ నేరుగా చెవుల్లో అమరిపోతాయి. దీంతో శబ్ద తరంగాలు.. చెవిపొరకు చాలా దగ్గరై ప్రభావం చూపుతాయి. ఎక్కువ సమయం, అధిక శబ్దంతో వినడం వల్ల వినికిడి శక్తి తగ్గడం, చెవుల్లో చికాకుగా అనిపించడం(టిన్నిటస్), అసౌకర్యం, ఇన్ఫెక్షన్లు వంటివి సమస్యలు తలెత్తే అవకాశముంది. అలాగే బయటి శబ్దాలు వినిపించకుండా ఉండా లనే ఉద్దేశంతో చాలామంది తెలియకుండానే వాల్యూమ్‌ను పెంచేస్తుంటారు. ఇది చెవులపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. కాబట్టి నియంత్రిత వాల్యూమ్‌ను దాటకుండా చూసుకోవాలని నిపుణులు అంటున్నారు.

**హెడ్‌ఫోన్స్:**

ఓవర్-ఇయర్ హెడ్‌ఫోన్స్.. చెవులకు బయటి భాగంలో ఉంటాయి. ఇవి చెవిపొరకు కొంత దూరంలో ఉండటంతో శబ్ద ప్రభావం తక్కువగా ఉంటుంది. అంతేకాకుండా మెరుగైన నాయిస్ క్యాన్సిలేషన్ సదుపాయం ఉండటంతో చుట్టూ ఎక్కువ శబ్దం ఉన్నా వాల్యూమ్‌ను అధికంగా పెట్టాల్సిన అవసరం అంతగా ఉండదు. కాబట్టి ఇయర్‌బడ్స్‌తో పోలిస్తే హెడ్‌ఫోన్స్ కొంత వరకు సేఫ్ అని నిపుణులు సూచిస్తున్నారు.ఏ పరికరమైనా అధిక శబ్దంతో, ఎక్కువసేపు వినియోగిస్తే వినికిడి దెబ్బ తినే ప్రమాదం ఉంటుంది. చెవి లోపలి భాగంలోని సూక్ష్మ కేశ కణాలు దెబ్బతింటే అవి మళ్లీ ఏర్పడవు. అందుకే శబ్ద స్థాయిని నియంత్రించడం అత్యంత అవసరం విషయం తెలియదు.

# ఏయే పాలను ఎవరు తాగాలి


# వాటిల్లో ఏమేం పోషకాలు ఉంటాయి.

పాలు చాలా కాలంగా సంపూర్ణ పోషకాహారంగా గుర్తింపు పొందాయి. ఎముకలను బలంగా ఉంచడం నుంచి శరీర ఎదుగుదలకు తోడ్పడడం వరకు పాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ప్రస్తుతం మార్కెట్లో ఆవు పాలు, మేక పాలు, సోయా, బాదం, కొబ్బరి పాలు వంటి అనేక ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి రకమైన పాలకు ప్రత్యేకమైన పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా అనారోగ్యం, గాయాలు లేదా శస్త్రచికిత్స తర్వాత కోలుకునే సమయంలో సరైన పాల ఎంపిక శరీర



పునరుద్ధరణకు ఉపయోగపడుతుంది. శరీర కణజాలాల మరమ్మత్తు, కండరాల పునర్నిర్మాణం, ఎముకలను బలపరిచే ప్రక్రియలకు అవసరమైన అన్ని ముఖ్యమైన అమినో ఆమ్లాలను సహజంగా అందించే పానీయాలలో పాలకు ప్రత్యేక స్థానం ఉంది. అందువల్ల ఆరోగ్య పునరుద్ధరణ సమయంలో పాల వినియోగాన్ని ప్రయోజనకరంగా భావిస్తారు.

# ఇంట్లోనే ప్రొటీన్ పౌడర్ ఎలా తయారు చేసుకోవాలో తెలుసా



ఈ మధ్యకాలంలో ఫిట్‌నెస్, ఆరోగ్యంపై అవగాహన పెరగడంతో చాలా మంది ఖరీదైన మార్కెట్ ప్రొటీన్ పౌడర్‌లకు బదులుగా సహజ పదార్థాలతో తయారుచేసిన ఇంటి ప్రొటీన్ పౌడర్‌ను ఉపయోగిస్తున్నారు. ఇది ఖర్చును తగ్గించడంతో పాటు శరీరానికి అవసరమైన ప్రొటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు వంటి పోషకాలను కూడా అందిస్తుంది. అంతేకాకుండా, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ఇందులో ఉపయోగించే పదార్థాలను మార్చుకునే అవకాశం కూడా ఉంటుంది. బాదం, వేరుశెనగ, జీడిపప్పు, ఓట్స్, గుమ్మడి గింజలు, అవిసె గింజలు వంటి పోషక విలువలు అధికంగా ఉండే పదార్థాలతో ఇంట్లోనే సులభంగా ప్రొటీన్ పౌడర్ తయారు చేసుకోవచ్చు.

**కావలసిన పదార్థాలు:**

బాదం -- 1 కప్పు
వేరుశెనగలు (వేయించినవి) -- 1 కప్పు
జీడిపప్పు -- 1 కప్పు
ఓట్స్ -- అర కప్పు
అవిసె గింజలు -- అర కప్పు
గుమ్మడి గింజలు -- పావు కప్పు
యాలకుల పొడి -- 2 టీస్పూన్లు

ఈ పదార్థాల్లో ప్రొటీన్, ఫైబర్, మంచి కొవ్వులు ఎక్కువగా ఉంటాయి.

**తయారీ విధానం:**

ముందుగా బాదం, వేరుశెనగ, ఓట్స్, అవిసె గింజలు, గుమ్మడి గింజలను తేలికగా వేయించాలి.
ఇలా చేయడం వల్ల వాటిలో ఉన్న తేమ తగ్గి పొడి ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది.
తర్వాత వాటిని పూర్తిగా చల్లారనివ్వాలి.
అన్ని పదార్థాలను మిక్సీ లేదా గ్రైండర్‌లో వేసి మెత్తగా పొడిగా చేయాలి.
చివరగా యాలకుల పొడి కలిపి బాగా మిక్స్ చేయాలి.
ఈ మిశ్రమాన్ని గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకోవాలి.
ఇలా మీ ఇంట్లోనే సహజమైన ప్రొటీన్ పౌడర్ సిద్ధమవుతుంది.

**ప్రొటీన్ పౌడర్ ప్రయోజనాలు:**

శరీరానికి అవసరమైన ప్రొటీన్ అందుతుంది.
కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది.
ఎక్కువసేపు కడుపు నిండిన భావన ఇస్తుంది.
ఫైబర్ వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది.
ఆరోగ్యకరమైన కొవ్వుల ద్వారా శక్తి లభిస్తుంది.
వ్యక్తి ఆహారం, వయస్సు, ఆరోగ్య పరిస్థితిని బట్టి ప్రయోజనాలు మారవచ్చు.

**ఎలా తీసుకోవాలి:**

1--2 స్పూన్ల ప్రొటీన్ పౌడర్‌ను పాలు, గంజి లేదా పెరుగులో కలిపి తీసుకోవచ్చు.
చాలామంది దీనిని ఉదయం అల్పాహారంలో లేదా వ్యాయామం తర్వాత తీసుకుంటారు.
ఏదైనా అలర్జీలు లేదా ఆరోగ్య సమస్యలు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది.

# టీ, కాఫీ, కోలా పానీయాలు ఏది పళ్లకు ఎక్కువ హాని చేస్తుంది

చాలా మంది ఉదయం టీతో రోజు ప్రారంభిస్తారు. ఆఫీసులో కాఫీ తాగుతారు. ఇంకొంత మంది కోలా పానీయాలు కూడా తాగుతారు. కానీ ఈ పానీయాల్లో ఏది పళ్లకు ఎక్కువ హాని చేస్తుందో చాలా మందికి తెలియదు.ఆరోగ్య నిపుణులు తెలిపిన సమాచారం ప్రకారం.. ఈ మూడు పానీయాలు నోటి ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి కానీ వాటి ప్రభావం వేరుగా ఉంటుంది. పళ్లపై మరకల విషయానికి వస్తే బ్లాక్ టీనే ఎక్కువ ప్రభావం చూపుతుంది.

**బ్లాక్ టీ**

బ్లాక్ టీలో ఉండే టానిన్లు, రంగు పదార్థాలు పళ్ల పై పొర (ఎనామెల్) కు అతుక్కుంటాయి. కాలక్రమేణా ఇవి పళ్లను పసుపు లేదా గోధుమ రంగులోకి మార్చుతాయి. రోజూ ఎక్కువ టీ తాగేవారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. దీర్ఘకాలంగా దంత శుభ్రతను పట్టించుకోకపోతే మరకలు ఇంకా ఎక్కువగా కనిపిస్తాయి.

**కాఫీ**

కాఫీ కూడా పళ్లపై మరకలు ఏర్పడేందుకు ప్రధాన కారణాల్లో ఒకటి. ఇందులో ఉండే రంగు పదార్థాలు పళ్ల పైపొరకు అతుక్కుని, కాలక్రమేణా పళ్లను పసుపు లేదా గోధుమ



రంగులోకి మారుస్తాయి. ముఖ్యంగా రోజుకు పలుమార్లు కాఫీ తాగే వారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. కాఫీలో చక్కెర కలపడం వల్ల నేరుగా మరకలు పెరగకపోయినా, అది దంత క్షయం, ఇతర నోటి ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది.

**కోలా పానీయాలు**

కోలా పానీయాలు పళ్లకు ఎక్కువ హాని చేస్తాయని చాలా మంది భావిస్తారు. అయితే, పళ్లపై మరకలు ఏర్పడే విషయంలో ఇది టీ లేదా కాఫీతో పోలిస్తే తక్కువ ప్రభావం చూపుతుంది. కానీ ఇందులో ఉండే ఆమ్లాలు పళ్లను రక్షించే ఎనామెల్‌ను క్రమంగా బలహీనపరుస్తాయి. ఎనామెల్ దెబ్బతింటే ఇతర ఆహారాలు, పానీయాల వల్ల వచ్చే మరకలు పళ్లకు సులభంగా అంటుకునే అవకాశం ఉంటుంది.

# నిమ్మకాయ ఎండిపోయిందా

# పారేయకండి ఇలా వాడండి




నిమ్మకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. విటమిన్-సి సమృద్ధిగా ఉండే ఈ నిమ్మకాయలను పానీయాలు, వంటకాలు, ఊరగాయలు తయారీలో విస్తృతంగా ఉపయోగిస్తారు. అందుకే చాలామంది ఒకేసారి ఎక్కువ నిమ్మకాయలు కొనుగోలు చేస్తుం టారు. అయితే కొన్ని రోజుల తర్వాత అవి ఎండపోవడంతో పనికిరావని భావించి చెత్తలో పడేస్తారు. కానీ ఎండిన నిమ్మకాయలు కూడా అనేక రకాలుగా ఉపయోగపడతాయి.

**సింక్ శుభ్రం చేయడానికి**

ఎండిన నిమ్మకాయను రెండు ముక్కలుగా కోసి సింక్‌పై రుద్దితే సహజ క్లీనర్‌లా పనిచేస్తుంది. సింక్‌లో పేరుకుపోయిన మురికి, బ్యాక్టీరియా, దుర్వాసనను తొలగించడంలో సహాయపడుతుంది.

**దుర్వాసన తొలగించడానికి**

నిమ్మకాయ ఎండిపోయినా దాని సువాసన కొంతవరకు ఉంటుంది. ఎండిన నిమ్మకాయ ముక్కలపై కొద్దిగా బేకింగ్ సోడా చల్లి ఫ్రిజ్, షూ ర్యాక్ లేదా అల్మారాలో ఉంచితే దుర్వాసన తగ్గుతుంది.

**పాత్రలను మెరిపించడానికి**

ఇత్తడి, రాగి, స్టీల్ పాత్రలపై ఉన్న మరకలను తొలగించడానికి ఎండిన నిమ్మకాయ ఉపయోగపడుతుంది. పాత్రపై కొద్దిగా ఉప్పు చల్లి, నిమ్మకాయ ముక్కతో రుద్దితే మరకలు తొలగి పాత్రలు మెరిసిపోతాయి.

**కీటకాలను దూరం చేయడానికి**

చీమలు, కొన్ని కీటకాలకు నిమ్మ వాసన నచ్చదు. ఎండిన నిమ్మకాయ ముక్కలను వంటగది మూలల్లో ఉంచితే కీటకాలు ఆహారం దగ్గరకు రాకుండా సహాయపడుతుంది.

# తెగ పాపులరైంది




తెలంగాణలో లంబాడీ సమాజిక వర్గానికి దగ్గర లక్షణాలుండే లంబానీలు బళ్లారి ప్రాంతంలో ఉన్నారు. వారి ఎంబ్రాయిడరీ కళ అద్భుతమైనది మరే ఎంబ్రాయిడరీ దానికి సాటిరాదు అయినా.. ఆ సామాజిక వర్గమే దూరం పెడుతున్న సంప్రదాయ దుస్తులను నగరాల్లోని నవతరానికి పరిచయం చేయాలని 'తెగ' ప్రయత్నం చేస్తోంది నిహారిక ఏలేటి. అమెరికాలో పుట్టి, హైదరాబాద్‌లో పెరిగిన నిహారిక ఆవిష్కరించిన 'తెగ' సస్టెయినబుల్ ఫ్యాషన్ ఇండస్ట్రీలో భారతీయ అందాలకు అంతర్జాతీయ గుర్తింపుతెచ్చింద్ లంబానీ అందాలపై 'తెగ'

# జీవితంలో ఒక్కసారైనా దర్శించాల్సిన పుణ్యక్షేత్రం- 84 వేల మంది ఋషులు తపస్సు చేసిన దేవభూమి ఇదే!

హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా దర్శించాలని ఎదురు చూసే పుణ్యక్షేత్రం నైమిశారణ్యం. ఎనభై నాలుగు వేలమంది ఋషులు తపస్సు చేసిన తపోభూమిగా, ముక్కోటి దేవతలు కొలువుదీరిన దేవభూమిగా నైమిశారణ్యం ప్రసిద్ధి చెందింది. అందమైన ప్రకృతి సౌందర్యాలు మధ్య, ప్రశాంతమైన వాతావరణంలో, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉండే ఆలయ సముదాయాలతో అలరారే పుణ్యక్షేత్రం నైమిశారణ్యం క్షేత్రం విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.





పురాణాల పుట్టినిల్లు!హిందూ సంప్రదాయం ప్రకారం ఏ వ్రతం చేసినా, ఏ పూజ చేసినా ఆ వ్రతానికి ఒక కథ ఉంటుంది. ప్రతి కథలోనూ 'పూర్వం నైమిశారణ్యంలో సూత మహాముని శౌనకాది ఋషులకు' అంటూ కథ ప్రారంభం కావడం మనకు తెలిసిందే! ప్రత్యేకించి సత్యనారాయణ స్వామి వ్రత కథ, వినాయక చవితి వ్రత కథ వంటి వాటిల్లో ఈ ప్రస్తావన మనందరికీ సుపరిచితమే! అలాగే వ్యాసమహర్షి అష్టాదశ పురాణాలు ఇక్కడే రచించారని ఈ క్షేత్ర స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. అంతేకాదు శ్రీ మద్ భాగవతం, పద్మ పురాణం, వాయు పురాణం, మార్కండేయ పురాణం వంటి అనేక పురాణాలు తొలిసారిగా ఋషులకు వివరించిన దివ్య ప్రదేశమే నైమిశారణ్యం. అందుకే ఈ క్షేత్రాన్ని పురాణాల పుట్టినిల్లుగా పిలుస్తారు.నైమిశారణ్యం ఎక్కడుంది?

నైమిశారణ్యం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సీతాపూర్ జిల్లాలో గోమతి నదీతీరంలో వెలసి ఉంది. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు స్వయంవ్యక్తమైన 8 తపోవనాల్లో నైమిశారణ్యం కూడా ఒకటి. భగవంతుడు తనంత తానే స్వయంగా ప్రకటితమైన ప్రదేశాలు దివ్యాలయాలుగా విరాజిల్లుతున్నాయి. అవే శ్రీరంగం, తిరుమల, ముక్తినాథ్, శ్రీముష్ణం, తోటాద్రి, పుష్కరం, బద్రీనాథ్, నైమిశారణ్యం. ప్రతి హిందువు తన జీవితకాలంలో ఈ 8 క్షేత్రాలు దర్శించాలని తపిస్తారు. ఇంతటి విశిష్టత కలిగిన నైమిశారణ్యం క్షేత్ర పురాణం గురించి తెలుసుకుందాం.క్షేత్ర పురాణం

ద్వాపర యుగం అంతమై కలియుగ ఆరంభమైన సమయంలో తాము తపస్సు చేసుకోవడానికి ఓ పుణ్య ప్రదేశాన్ని చూపించమని మహర్షులు, ఋషులందరూ కలిసి బ్రహ్మదేవుని ప్రార్థించారంట! అప్పుడు బ్రహ్మ ఓ పెద్ద చక్రాన్ని సృష్టించి, మహర్షులను దానివెంట వెళ్లమని, ఎక్కడైతే ఆ చక్రం ఆగి విరుగుతోందో ఆ ప్రదేశమే తపోభూమి అని, యజ్ఞార్హత కలిగిన ప్రదేశమని సూచించాడంట! చక్రాన్ని అనుసరించిన మునులు

బ్రహ్మదేవుని ఆదేశం మేరకు మునులంతా చక్రాన్ని అనుసరించి వెళ్తే ఆ చక్రానికి ఉండే అంచు అంటే 'నేమి' ఈ అరణ్య ప్రాంతంలో పడిందట! అలా 'నేమి' పడిన అరణ్య ప్రాంతం కాబట్టి ఈ తపోవనానికి నైమిశారణ్యం అనే పేరు వచ్చింది. ఆ విధంగా నైమిశారణ్యం భగవంతుని స్వయంవ్యక్త క్షేత్రాల్లో ఒకటిగా నిలిచింది.పురాణాలు బోధించిన పుణ్యభూమి


ఈ నైమిశారణ్యంలోనే వ్యాస మహర్షి చతుర్వేదాలను, అష్టాదశ పురాణాలను తన శిష్యులకు బోధించాడంట! అలాగే సూత మహాముని, శౌనకాది మునులకు అష్టాదశ పురాణాలు ఇక్కడే వినిపించాడట! వైశంపాయనుడు కూడా ఇక్కడే భాగవత పారాయణ చేసాడంట! అలాగే సూత ముని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత విధానాన్ని, వ్రతకథను తొలిసారిగా నైమిశారణ్యంలోనే వివరించాడంట! అలాగే శ్రీరాముడు నైమిశారణ్యంలోనే అశ్వమేధ యాగాన్ని చేసి, సీతాదేవి పేరిట ఓ గ్రామాన్ని దానం చేసినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. ఆ గ్రామాన్నే ఇప్పుడు సీతాపూర్ గా పిలుస్తున్నారు. నడిచే దైవంగా ఖ్యాతి చెందిన శ్రీ ఆది శంకరాచార్యుల వారు కూడా తమ దిగ్విజయ యాత్రలో భాగంగా నైమిశారణ్యాన్ని సందర్శించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.నైమిశారణ్యంలో దర్శించాలి ్సన ఆలయాలుఅనేక ఆలయాలకు నెలవుగా చూద్దాం.చక్రతీర్థంబ్రహ్మదేవుడు విసిరిన చక్రం పడిన పవిత్ర ప్రదేశమే చక్రతీర్థం. ఈ పవిత్ర తీర్థంలో స్నానమాచరిస్తే శారీరక మానసిక రుగ్మతలు నయమవుతాయని విశ్వాసం. ఈ చక్రతీర్థం చుట్టూ వినాయకుడు, సీతారామలక్ష్మణులు ఆలయాలతో పాటు ప్రధానంగా భూతేశ్వర్ మహాదేవ్ మందిరాన్ని కూడా భక్తులు తప్పకుండా దర్శించుకోవాలి. పరమేశ్వరుడు ఇక్కడ స్వయంభువుగా, నైమిశారణ్య రక్షకుడిగా వెలిశాడని అంటారు. సీతాదేవి పూజించిన ఈ స్వామికి అభిషేకం చేస్తే ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించిన ఫలం కలుగుతుందని శాస్త్ర వచనం.లలితాదేవి ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో

# ఇన్‌స్టాగ్రామ్ యూజర్లకు గుడ్‌న్యూస్- గ్రిడ్ రీఆర్డర్ ఫీచర్ వచ్చేసింది




ఇన్‌స్టాగ్రామ్ యూజర్లు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఫీచర్ ఎట్టకేలకూ వచ్చేసింది. దీంతో ఇప్పుడు ప్రొఫైల్ గ్రిడ్‌లో పోస్ట్‌లను డిలీట్ చేసి మళ్లీ అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేకుండానే రీఅరేంజ్ చేసుకోవచ్చు. ఈ అప్‌డేట్‌తో, ఏళ్లుగా క్రియేటర్లతో పాటు సాధారణ యూజర్లను ఇబ్బంది పెట్టిన క్రోనోలాజికల్ డిస్‌ప్లే విధానానికి ఇన్‌స్టాగ్రామ్ స్వస్తి పలికింది. ఈ గ్రిడ్ రీఆర్డర్ అప్‌డేట్‌ను ఇన్‌స్టాగ్రామ్ తన అధికారిక క్రియేటర్ అకౌంట్‌లో ప్రకటించింది. ఈ ఫీచర్ "మీ బెస్ట్ పోస్ట్‌లను హైలైట్ చేయాలన్నా, ప్రొఫైల్‌ను మీ స్టైల్‌లో సెట్ చేసుకోవాలన్నా సరిగ్గా సరిపోతుంది" అని పేర్కొంది.ఈ ఫీచర్ ఎలా ఉపయోగపడుతుంది రీఆర్డర్ గ్రిడ్ ఫీచర్?తో యూజర్లు తమ ప్రొఫైల్‌ను మరింత ఫ్లెక్సిబుల్‌గా మలచుకోవచ్చు. గ్రిడ్‌ని అందంగా కలర్-కోడెడ్‌గా పెట్టుకోవాలన్నా, ఇంపార్టెంట్ పోస్ట్‌లను పైకి తేవాలన్నా, లేదా స్టోరీ చెప్పేలా పోస్ట్‌లను ఆర్డర్‌లో పెట్టుకోవాలన్నా ఈ ఫీచర్ చాలా ఉపయోగపడుతుంది.ఇంతకుముందు ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్‌లో పోస్ట్‌లు రివర్స్ క్రోనోలాజికల్ ఆర్డర్‌లోనే కనిపించేవి. అంటే ఎప్పుడూ లేటెస్ట్ కంటెంట్ ముందు వచ్చేది. ఇప్పుడు కొత్తగా వచ్చిన '=ఫీచర్ ఆ రూల్‌ను తీసేసింది. దీంతో యూజర్లు తమ ప్రొఫైల్ గ్రిడ్‌లో ఏ పోస్ట్‌నైనా, ఎప్పుడు పబ్లిష్ చేసినా సరే, ఎక్కడ కావాలంటే అక్కడ ఫీచర్ రోల్‌అవుట్ కావడానికి ముందు, దాదాపు ఏడాది క్రితమే ఇన్‌స్టాగ్రామ్ హెడ్ ఆడమ్ మొస్సేరి ఈ ఫంక్షనాలిటీ గురించి హింట్ ఇచ్చారు. అంతకంటే ముందు 2022లోనే రీసెర్చర్ అలెస్సాంద్రో పలూజి ఇన్‌స్టాగ్రామ్ కోడ్‌లో 'జుంత్ +తీఱు' అనే హిడెన్ ఫీచర్ ఉందని బయటపెట్టారు. అంటే ఇన్‌స్టాగ్రామ్ ఏళ్లుగా దీనిపై పనిచేస్తోందని అర్థమవుతోంది.

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!



నవగ్రహాలలో గురు గ్రహానికి మంచి స్థానముంది. విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండాలన్నా, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నా గురువు అనుగ్రహం ఎంతో ముఖ్యం. గురువు అనుగ్రహం లేకుంటే మందబుద్ధిగా ఉండడం, పరీక్షల్లో తరచుగా వైఫల్యం చెందడం వంటివి జరుగుతుంటాయి. విద్యార్థులు చదువులో ఉన్నత స్థితికి చేరుకోవడానికి గురువు బోధనలు పాటించడం ఎంత ముఖ్యమో నవగ్రహాలలో గురువు అనుగ్రహం కూడా అంతే అవసరం. ఈ కథనంలో విద్యార్థులు గురువు అనుగ్రహం కోసం పాటించాల్సిన పరిహారాలు గురించి తెలుసుకుందాం.

**గురువారం పరిహారం!**

పిల్లల బంగారు భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం పిల్లలతో తరచుగా గణపతి, సరస్వతి పూజ సూర్యనమస్కారం, హయగ్రీవ స్తోత్రాలు చేయిస్తుండాలి. విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు, వారు క్రమశిక్షణతో మంచి అలవాట్లు, ఆలోచనలతో కూడిన విద్యార్జన సాధన కోసం శివ స్వరూపమైన దక్షిణామూర్తిని ఆరాధించాలి. ఇది మాత్రమే కాకుండా గురు గ్రహ అనుకూలత కోసం శాస్త్రంలో సూచించిన మరికొన్ని పరిహారాలు కూడా తెలుసుకుందాం.

**దక్షిణామూర్తి ఆరాధన**

గురు గ్రహ అనుకూలత కోసం గురువారం రోజు శివాలయంలో ప్రతిష్ఠించి ఉన్న దక్షిణామూర్తి ఎదురుగా పసుపు రంగు వస్త్రం పైన బియ్యం పిండితో తయారు చేసిన రెండు చిన్న ప్రమిదలు పెట్టి, ఒక్కో ప్రమిదలో రెండేసి వత్తులు వేసి, నేతి దీపాలు పెట్టాలి. దీపాలను కుంకుమతో అలంకరించాలి. పిదప భక్తి శ్రద్ధలతో దక్షిణామూర్తి స్తోత్రం పారాయణ చేయాలి. నానబెట్టిన పచ్చి శనగలు దండగా కూర్చి, ఆ మాలను దక్షిణామూర్తికి వేయాలి. ఇలా 9 గురువారాలు చేస్తే కోరుకున్న చోట చదువుకునే అవకాశాలతో పాటు విదేశాలలో విద్యార్జనకు ఉన్న ఆటంకాలు కూడా తొలగుతాయి.

**కొబ్బరి చిప్పలో దీపారాధన**

దత్తాత్రేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి రెండు చిప్పల్లో కొబ్బరి నూనె పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ పరిహారం కూడా 9 గురువారాలు పాటించాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో తెలివితేటలు పెరిగి చదువులో చురుగ్గా ఉంటారు.

**గోపూజ**

గురువారానికి లక్ష్మీవారమని కూడా పేరుంది. గురువారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంవారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా భకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని ద

**దత్త పారాయణ**

దత్తాత్రేయ స్వామి జీవిత చరిత్ర అయిన గురు చరిత్ర ప్రతి గురువారం పారాయణ చేయడం వల్ల గురుగ్రహ అనుగ్రహం పరిపూర్ణంగా లభిస్తుంది. కుటుంబంలో ఆర్థిక సమస్యలు తొలగి పోతాయి.

**గురు క్షేత్రాల దర్శనం**

జాతకంలో గురు గ్రహం బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని దశాశ్వమేధ ఘాట్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ బృహస్పతి మహాదేవ్ మందిర్ కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం నైనిటాల్ జిల్లా సమీపంలో సముద్ర మట్టానికి సుమారు 8000 అడుగుల ఎత్తులో ఉన్న దేవ గురు పర్వతంపై వెలసిన బృహస్పతి ఆలయం కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇవి కాకుండా ప్రముఖ దత్త క్షేత్రమైన గాణగాపూర్, కురుపురం, శిర్డీ సాయినాథుని ఆలయం కూడా ప్రసిద్ధి చెందిన గురు క్షేత్రాలు. ఈ ఆలయాలను దర్శించడం వల్ల గురు గ్రహ దోషాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయి.

**పిల్లలు మాట వినడం లేదా!**

ఒకవేళ పిల్లలు ఇలాంటి పూజలు చేయడానికి ఇష్టపడని సందర్భాలలో పిల్లల తరపున వారి తల్లిదండ్రులు ఈ పూజలు చేయడానికి శాస్త్రం అనుమతిస్తుంది. కాబట్టి పిల్లలే పూజలు చేయాలని అనుకోకుండా వారి తరపున పెద్దలు కూడా ఈ పూజలు చేయడం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు.

విద్యార్థులకు చదువులో ఆటంకాలు తొలగించి వృత్తి పరమైన పురోగతి అందించే ఈ గురువారం పరిహారాలు పాటించడం వల్ల విద్యాపరమైన అభివృద్ధితో పాటు సకల శుభాలు పొందవచ్చు.

**ఓం శ్రీ గురుభ్యోనమః!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి.వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# పౌర్ణమికి ముందు కుబేర పూజ- ఇలా చేస్తే అష్టైశ్వర్యాలు మీ సొంతం!

ఐశ్వర్యానికి అధిపతియైన కుబేరుని భక్తితో పూజించే వారికి సకల సంపదలతో పాటు ఆయురారోగ్య ఐశ్వర్య భాగ్యాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి. మరి భాగ్యాలను ప్రసాదించే కుబేరుని ఎప్పుడు పూజించాలి? ఎలా పూజిస్తే అదృష్టం వరిస్తుందో ఈ కథనంతో తెలుసుకుందాం.



**ఎవరీ కుబేరుడు?**

సహజంగా కుబేరుని పేరు వినగానే వేంకటేశ్వర స్వామికి అప్పిచ్చిన వాడిగా మాత్రమే గుర్తొస్తుంది. సాక్షాత్తు శ్రీమన్నారాయణుని స్వరూపం, లక్ష్మీదేవికి పతి అయిన వేంకటేశ్వర స్వామి అంతటివానికే అప్పిచ్చాడంటే కుబేరుడు మహా ధనవంతుడని తెలుస్తోంది. మన నిత్యజీవితంలో డబ్బున్న మారాజుల్ని కుబేరులతో పోలుస్తాం. సిరి సంపదలకు, నవ నిధులకు అధిపతి అయిన కుబేరుడు ఉత్తర దిక్పాలకుడు. అథర్వణ వేదం ప్రకారం ఈయన గుహ్యాధిపుడు. కుబేరుడు అంటే 'కు' అంటే అవలక్షణాలున్న, 'బేరం' అంటే శరీరము కలవాడు అని అర్థం.

పురాణాల ప్రకారం కుబేరుని స్వరూపం

కుబేరుడు పేరుకి తగ్గట్టుగానే పొట్టిగా, పెద్ద పొట్టతో, మూడు కాళ్లు, ఒకే కన్ను, ఎనిమిది పళ్ళతో ఉంటాడని, ముఖము ఎడమ వైపుకి వాలినట్టు ఉంటుందనీ మన పురాణాలలో వివరించి ఉంది. శివ పురాణం, మత్స్య, స్కంద పురాణాల ప్రకారం, కుబేరుని శరీరం వినాయకుని పోలి ఉంటుందని తెలుస్తోంది.

**కుబేరుని జననం**

కైలాసం వద్ద ఉండే అలకానగరం కుబేరుని నివాస స్థలం. భరద్వాజ మహర్షి తన కుమార్తె అయిన దేవవర్ణిని విశ్రవునికిచ్చి వివాహం జరిపించారు. వీరిరువురికి జన్మించిన వాడే . విశ్రవుని కుమారుడు కాబట్టి ఇతనికి వైశ్రవణుడని పేరు. ఈ వైశ్రవణుడే కుబేరుడు.

**సకలజన పూజనీయుడు**

హిందువులే కాక, బౌద్ధ, జైన మతాల వారు కూడా అధికంగా పూజించే దైవం కుబేరుడు. బౌద్ధులు ఈయనని వైశ్రవణుడు లేదా జంభాలుడు అని పిలుస్తారు. ఈ విశ్వంలో అనేక సంపదలున్నాయి. అయితే ఆ సంపద ఏదైనా, అది ఏ రూపంలో ఉన్నప్పటికీ దానికి అధిపతి మాత్రం కుబేరుడే !

**నవనిధులు**

మన పురాణాల ప్రకారం నవనిధులనే గొప్ప సంపదలున్నాయి. అవే పద్మనిధి, మహాపద్మ నిధి, శంఖనిధి, మకరనిధి, కచ్ఛపనిధి, ముకుందనిధి, కుందనిధి, నీలనిధి, వర్చసనిధి అనే వాటిని 'నవ నిధులు' అంటారు. ఈ నవనిధులు కుబేరుని అధీనంలో వుంటాయి. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడి అర్చావతారమైన శ్రీ వేంకటేశ్వరస్వామి కూడా తన వివాహానికి అవసరమైన ధనాన్ని కుబేరుని నుంచే అప్పుగా తీసుకున్నాడు. అలాంటి కుబేరుడి అనుగ్రహం లభిస్తే అంతకన్నా అదృష్టం ఏముంటుంది? ఐశ్వర్యానికి అధిపతియైన కుబేరుని భక్తితో పూజించుకునే వారికి సకల సంపదలతో పాటు ఆయురారోగ్య భాగ్యాలు కలుగుతాయని విశ్వాసం. మరి కుబేరుని ఎలా పూజిస్తే అదృష్టం వరిస్తుందో తెలుసుకుందాం.

**కుబేరుని పూజా విధి**

శుక్రవారం పౌర్ణమి కలిసి వచ్చిన రోజు కానీ, శుక్రవారం దశమి తిథి రోజుకాని, లేదా పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజు కానీ కుబేర పూజ చేయడం శ్రేష్టం. ముఖ్యంగా అధికమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం కుబేర పూజ చేయడం అన్ని విధాలా శ్రేష్టమని పండితులు చెబుతున్నారు. మే 29, అధికమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం ఈ పూజ చేయడం శుభకరం. ఈ రోజు సూర్యోదయంతో తలారా స్నానం చేసి పూజామందిరాన్ని శుభ్రం చేసుకుని ఇల్లంతా సువాసన భరితమైన ధూపాన్ని వేయాలి. ప్రశాంతమైన మనసుతో పూజ ప్రారంభించాలి. రాహుకాలం, యమగండం లేని సమయంలో పూజ ప్రారంభించాలి. కుబేరుని అనుగ్రహం కోసం చేసే ఈ పూజ వీలైనంత వరకు శుక్రవారం సంధ్యా సమయంలో చేయడం అధిక ఫలాన్ని ఇస్తుందని శాస్త్రం చెబుతోంది.

**పూజకు ఇలా సిద్ధమవుదాం**

పూజామందిరంలో తూర్పు దిశలో పద్మాసనంలో కూర్చోవాలి. ముందుగా చెక్కతో చేసిన పీటపై పసుపు లేదా ఎర్రటి వస్త్రాన్ని పరచాలి. పసుపు, కుంకుమ, కొబ్బరికాయ, చందనం, అరటి ఆకు, మామిడాకులు, తమలపాకులు, ఫల పుష్పాలు, సాంబ్రాణి, కర్పూరం, నవధాన్యాలు, అరటి పండ్లు ముందుగా సిద్ధం చేసుకుని ఉంచుకోవాలి.

**కలశపూజ**

ఒక రాగి చెంబులో కానీ, వెండి చెంబులో కానీ శుద్ధ జలాన్ని నింపి, అందులో కొంచెం పసుపు, కుంకుమ, అక్షింతలు, రూపాయి నాణెం వేసి కలశాన్ని సిద్ధం చేసుకోవాలి. ముందుగా సిద్ధం చేసుకున్న పీటపై గణపతిని, కులదైవాన్ని, కుబేరుని యంత్రం, ధన్వంతరీ భగవానులను చిత్రపటాలను ప్రతిష్ఠించుకోవాలి. కలశం ఎదురుగా నెయ్యితో దీపాలు వెలిగించాలి. ముందుగా భూమి పూజ, కలశ పూజ శాస్త్రోక్తంగా చేయాలి.

**గణపతి పూజ**

ముందుగా విఘ్నాలు తొలగించమని ప్రార్థిస్తూ గణాధిపతిని పూజించాలి. పసుపు గణపతిని తయారు చేసి గణేశుని షోడశ నామాలతో పూజించాలి. అనంతరం వినాయకుని పంచామృతాలతో అభిషేకించాలి. ఓం గం గణపతయే నమః అని ఐదు సార్లు జపించాలి. ఒక తమలపాకులో చిన్న బెల్లం ముక్కను ఉంచి గణనాథునికి నివేదించి నమస్కరించుకోవాలి.

**ఇంట్లోని నిధి పూజ**

గణపతి పూజ పూర్తయ్యాక మన ఇంట్లో ఉన్న బంగారు లేదా వెండి ఆభరణాలను పవిత్ర జలాలతో శుభ్రంగా కడిగి పూజలో ఉంచాలి. అలాగే కాంస్యం లేదా ఇత్తడి ఆభరణాలుంటే వాటిని కూడా శుభ్రం చేసి పూజలో ఉంచాలి. బంగారు వెండి ఆభరణాలను పసుపు, అక్షింతలతో పూజించాలి. అలాగే కాంస్యం లేదా ఇత్తడి ఆభరణాలను కుంకుమ, సింధూరం, అక్షింతలతో పూజించాలి.

కుబేరుని యంత్రం పూజ

# టీ20 శైలిలో ఆడిన వైభవ్




భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపై అధిక అంచనాలు పెట్టుకోవద్దని హెచ్చరించారు. వైభవ్ లాంటి ప్రతిభావంతుడైన యువ క్రికెటర్‌ను తనదైన శైలిలో ఎదగనివ్వాలని సౌరవ్ అన్నారు. అయితే, వైభవ్ రోజూ తనపై తానే అంచనాలను పెంచుకుంటున్నాడు. ప్రస్తుతం జాతీయ జట్టులో ఉన్న వైభవ్, ఇండియా 'ఎ' జట్టు తరఫున ఆడినప్పటి నుంచి మంచి ఫామ్‌లో ఉన్నాడు. అద్భుతమైన, ఆశాజనకమైన ఆరంభం లభించినప్పటికీ, యువ బ్యాటింగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఈరోజు ఇండియా 'ఎ' తరఫున తన తొలి అర్ధశతకాన్ని సాధించలేకపోయాడు. గురువారం దంబుల్లాలో ఆఫ్ఘనిస్తాన్ 'ఎ'తో జరిగిన ఇండియా 'ఎ' రెండవ లీగ్ మ్యాచ్‌లో, సూర్యవంశీ 44 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. అంతకుముందు వరుస బౌండరీలతో మెరిసిన వైభవ్, అర్ధశతకం సాధించలేకపోయాడు. టాస్ ఓడిపోయి బ్యాటింగ్ ఎంచుకున్న భారత ఆటగాళ్లు ప్రభసిమ్రన్ సింగ్, వైభవ్ ఆరంభం నుంచే ఆఫ్ఘన్ బౌలర్లను దండించారు. వైభవ్ 22 బంతుల్లో 9 ఫోర్ల సహాయంతో 44 పరుగులు చేశాడు. అతను అర్ధశతకానికి 6 పరుగుల దూరంలో అవుటయ్యాడు. కానీ, 15 ఏళ్ల బ్యాట్స్‌మెన్ వైభవ్ బ్యాటింగ్ శైలి అందరి దృష్టిని ఆకర్షించింది. వైభవ్ సూర్యవంశీ ఆడిన తీరు చూస్తే, అతను ఒక వన్డే మ్యాచ్‌ను టీ20 మ్యాచ్‌గా మార్చేశాడు. అతను వరుసగా రెండు బౌండరీలతో జట్టుకు బలమైన ఆరంభాన్ని అందించాడు. అంతకుముందు, శ్రీలంక 'ఎ' జట్టుపై వైభవ్ కేవలం 14 పరుగులకే ఔటయ్యాడు, కానీ ఆఫ్ఘనిస్తాన్ 'ఎ' జట్టుపై అతను అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని నిరూపించుకున్నాడు. గత సంవత్సరం, వైభవ్ ఇంగ్లాండ్ అండర్-19 జట్టుపై కేవలం 52 బంతుల్లోనే సెంచరీ సాధించి వన్డే క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డును నెలకొల్పాడు. ఆ సమయంలో ఆ రికార్డు గురించి తనకు తెలియదని చెప్పినప్పటికీ, వైభవ్ ఇలా అన్నాడు, "తదుపరి మ్యాచ్‌లో, పూర్తి 50 ఓవర్లు ఆడి 200 పరుగులు చేయడానికి ప్రయత్నిస్తాను. నేను ఎంత ఎక్కువ పరుగులు చేస్తే, జట్టుకు అంత ఎక్కువ ప్రయోజనం చేకూరుతుంది." నేటి మ్యాచ్‌లో, ఆఫ్ఘనిస్తాన్ ఆఫ్-సైడ్ ఫీల్డర్లు చాలా పటిష్టంగా ఉన్నా, బౌండరీ వద్ద స్వీపర్ కవర్ కీపర్ ఉన్నా, సూర్యవంశీ తాను క్రీజులో ఉన్న 22 బంతుల సమయంలో అసాధారణమైనదేమీ చేయడానికి ప్రయత్నించలేదు. దానికి బదులుగా, అతను బంతి తన వద్దకు వచ్చే వరకు వేచి ఉండి, ఆలస్యంగా ఆడాడు. దీనివల్ల అతను ఆఫ్-సైడ్‌లోని ఖాళీలోకి బంతిని సులభంగా పంపగలిగాడు. వైభవ్‌ను అవుటయ్యేలా చేసిన బంతి ఆఫ్ స్టంప్‌కు బయటగా వచ్చిన బౌన్సర్ అని గమనించాలి. మరోసారి, ఆఫ్ స్టంప్‌కు బయటగా వచ్చిన బౌన్సర్‌కే వైభవ్ అవుటయ్యాడు. ఇన్నింగ్స్‌లోని ఏడవ ఓవర్‌లో అతను చేసిన మరో పొరపాటు అతనికి భారీ మూల్యం చెల్లించేలా చేసింది.

# అక్టోబర్ 4 నుండి ఐసీసీ వన్డే ప్రపంచకప్

**• 2027 ప్రపంచకప్ షెడ్యూల్ విడుదల**



క్రికెట్ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐసీసీ మెన్స్ వన్డే వరల్డ్ కప్ తాత్కాలిక షెడ్యూల్ వచ్చేసింది. అక్టోబర్ 4 నుండి నవంబర్ 21 ఈ మెగా టోర్నీ జరగనున్నట్టు తెలుస్తోంది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియాలలో ఈ మ్యాచ్‌లు జరగనున్నట్టు తెలుస్తోంది. గత నెలలో అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఐసీసీ బోర్డు మీటింగ్ ఈ తేదీలపై ఏకాభిప్రాయం కుదిరిందని.. జూలైలో ఎడిన్‌బర్గ్‌లో జరగబోయే ఐసీసీ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ తేదీలపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని నివేదికలు స్పష్టం చేశాయి. ఈ నివేదిక ప్రకారం.. ఈ మెగా టోర్నీలోని మెజారిటీ మ్యాచ్‌లు దక్షిణాఫ్రికాలోనే జరగనున్నట్టు తెలుస్తోంది. ఈ టోర్నమెంట్ మొత్తంలో 54 మ్యాచ్‌ల జరగనుండగా అందులో సుమారు 41 మ్యాచ్‌లుకు దక్షిణాఫ్రికాలోని 8 స్టేడియాలు ఆతిత్యం ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఇక జింబాబ్వేలోని విక్టోరియా ఫాల్స్, హరారే స్పోర్ట్స్ క్లబ్, బులవాయోలోని క్వీన్స్ స్టేయాల్లో 8 నుండి 10 మ్యాచ్‌లు జరగనుండగా మిగతా మూడు మ్యాచ్‌లు నమీబియాలో జరగనున్నాయి. అయితే ఇప్పటి వరకు టీ20 ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ, మహిళల టీ20 ప్రపంచ కప్‌లకు ఆతిథ్యం ఇచ్చిన సౌత్రాఫ్రికా 2003 మూడు తర్వాత తొలిసారి మెన్స్ వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను నిర్వహించబోతుంది. అయితే ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను పాత పద్ధతిలోనే నిర్వహించబోతుంది. గతంలో జరిగిన రెండు ఎడిషన్లలో కేవలం 10 జట్లే పాల్గొనగా.. తాజాగా 2027లో జరగబోయే మెన్స్ వరల్డ్ కప్‌లో మళ్లీ 14 జట్ల ఫార్మాట్‌ను తీసుకురాబోతున్నారు.. అంటే మొత్తం 14 జట్లను రెండు గ్రూప్‌లుగా డివైడ్ చేసి.. ప్రతి గ్రూప్ నుండి టాప్ 3 స్థానాల్లో నిలిచిన జట్లను సూపర్ సిక్స్‌కు ఎంపిక చేస్తారు. ఇక ఐసీసీ సభ్య దేశాలైన దక్షిణాఫ్రికా, జింబాబ్వేలు దీనికి నేరుగా అర్హత సాధించగా, నమీబియా మాత్రం క్వాలిఫికేషన్ మ్యాచ్ ఆడిన తర్వాత సూపర్ సిక్స్‌కు రావాల్సి ఉంటుంది.

# టీమ్ఇండియాపై అఫ్ఘానిస్థాన్ గెలుపు

## డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 4 పరుగుల తేడాతో విజయం



2026 ట్రై సిరీస్‌లో యువ భారత్‌కు షాక్ తగిలింది. దంబుల్లా వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌లో భారత్- ఏపై అఫ్గానిస్థాన్- ఏ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 4 పరుగుల తేడాతో నెగ్గింది. మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో తొలుత ఆటను 49ఓవర్లకు కుదించారు. మొదట బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 349-9 భారీ స్కోర్ చేసింది. అనంతరం మరోసారి వర్షం ఆటకు అంతరాయం కలిగించింది. దీంతో అఫ్గాన్ టార్గెట్‌ను 38 ఓవర్లలో 294గా నిర్ణయించారు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో అఫ్గాన్ 25.5 ఓవర్లకు 177-2 వద్ద ఉన్న సమయంలో మళ్లీ వర్షం కురిసి మళ్లీ ఆట ఆగిపోయింది. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం అప్పటికి అఫ్గాన్ నాలుగు పరుగుల ముందంజలో ఉంది. దీంతో డీఎల్‌ఎస్ పద్ధతిలో అఫ్గాన్ ఏ విజయం సాధించింది. అఫ్గాన్ జట్టులో ఇమ్రాన్ మీర్ (75లి పరుగులు), బషీర్ షా (51లి పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో అర్షద్ ఖాన్, అనుకుల్ రాయ్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ 49 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 349 పరుగులు చేసింది. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (84 పరుగులు), రుతురాజ్ గైక్వాడ్ (66 పరుగులు), తిలక్ వర్మ (66 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. వైభవ్ సూర్యవంశీ (44 పరుగులు), సుయాన్ష్ షెడ్గే (40 పరుగులు) ఆకట్టుకున్నారు. అఫ్గాన్ బౌలర్లలో అబ్దుల్లా అహ్మద్జాయ్ 5 వికెట్లు, ఫర్మానుల్లా సఫీ 3, ఇమ్రాన్ మీర్ 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, ప్రస్తుత ట్రై సిరీస్‌లో భారత్ ఏ కు ఇది తొలి ఓటమి. గత మ్యాచ్‌లో శ్రీలంకతో నెగ్గిన తిలక్ సేన, ఈ మ్యాచ్‌లో ఓడింది. తదుపరి మ్యాచ్ జూన్ 15న శ్రీలంకతో ఆడాల్సి ఉంటుంది. ఆ తర్వాత 17న అఫ్గాన్‌తో తలపడాల్సి ఉంటుంది. అయితే ఈ సిరీస్‌లో భారత్ ఫైనల్‌కు చేరాలంటే ఈ రెండింటిలో కనీసం ఒక్కదాంట్లోనైనా నెగ్గాల్సిందే! తొలి మ్యాచ్‌లో శ్రీలంకపై విఫలమైన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ ఈ మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. తొలి నుంచే దూకుడు ప్రదర్శిస్తూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ అదిరే ఆరంభం అందించాడు. అతడి దూకుడుకు భారత్ 7 ఓవర్లకు 74 పరుగులు చేసింది. అయితే 7.1 ఓవర్ వద్ద అబ్దుల్లా అహ్మద్జాయ్ బౌలింగ్‌లో వైభవ్ ఔటయ్యాడు. దీంతో తొలి వికెట్‌కు 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అతడు 22 బంతుల్లోనే 200 స్ట్రైక్ రేట్‌తో 44 రన్స్ చేశాడు. ఆ తర్వాత ప్రియాంశ్ (8) విఫలమైనా, రుతురాజ్- తిలక్ అద్భుతంగా ఆడారు. చెరో హాఫ్ సెంచరీ బాదారు. చివర్లో సుయాన్ష్ మెరుపులు మెరిపించడంతో స్కోర్ 350కి చేరువగా వెళ్లింది.

## సిరాజ్‌ను తప్పించడంపై విమర్శలు

ఐర్లాండ్, ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌ల కోసం ఎంపిక చేసిన భారత జట్టు నుంచి మహమ్మద్ సిరాజ్‌ను తప్పించి, ప్రసిద్ధ్ కృష్ణను ఎంపిక చేయడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. వైట్ బాల్ క్రికెట్‌లో సిరాజ్‌కు వరుసగా అవకాశాలు రావడం లేదని, కేవలం బుమ్రా అందుబాటులో లేనప్పుడే అతడిని ఆడిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. అలాంటప్పుడు జట్టును ప్రకటించిన కొద్ది రోజులకే 'పనిభార నిర్వహణ' పేరిట సిరాజ్‌కు విశ్రాంతి ఇవ్వడంపై సెలక్టర్ల నిర్ణయాన్ని విశ్లేషకులు తప్పుబడుతున్నారు. ఐర్లాండ్, ఇంగ్లాండ్‌లతో జరగబోయే టీ20 సిరీస్‌ల కోసం భారత జట్టులో మహమ్మద్ సిరాజ్ పేరు కనిపించడం కొంత ఆశ్చర్యం కలిగించింది. ఎందుకంటే, అంతర్జాతీయ టీ20ల్లో సిరాజ్‌ను.. ఇటీవల పెద్దగా ఆడిన దాఖలాలు లేవు. రోహిత్ శర్మ సారథ్యంలో జూన్ 2024లో బార్బడోస్‌లో టీ20 ప్రపంచకప్ గెలిచినప్పటి నుంచి, సిరాజ్ కేవలం ఒకే ఒక ద్వైపాక్షిక టీ20ఐ సిరీస్ ఆడాడు. 2024లో శ్రీలంకతో సిరీస్‌లో బరిలోకి దిగాడు. 2026 టీ20 ప్రపంచ కప్‌లో, జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చినప్పుడు యూఎస్‌ఏతో జరిగిన ఒకే ఒక్క మ్యాచ్‌లో సిరాజ్ ఆడాడు. హర్షిత్ రాణా గాయ పడటం వల్ల సిరాజ్‌కు అనివార్యంగా చోటు దక్కింది. లేకపోతే బెంచ్‌పై కూర్చొనేవాడే. మరోవైపు వన్డేలలో కూడా భారత జట్టు ప్రణాళికల్లో సిరాజ్ ప్రాధాన్యత క్రమంగా తగ్గింది. 2023 ప్రపంచ కప్ తర్వాత, భారత్ ఆడిన 23 వన్డేలలో అతడు కేవలం తొమ్మిదింటిలో మాత్రమే ఆడాడు.

# ప్రపంచకప్‌లో ఫియర్‌లెస్ గేమ్ ఆడుతాం




**- టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్**

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో ఫియర్‌లెస్ గేమ్ ఆడుతామని టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తెలిపింది. పాకిస్థాన్‌తో జరిగే తొలి మ్యాచ్ నుంచే ఫియర్‌లెస్ అప్రోచ్‌ను అనుసరిస్తామని స్పష్టం చేసింది. దాయాదీ పాకిస్థాన్‌తో ఆదివారం బర్మింగ్‌హామ్ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో హర్మన్‌సేన్ టీ20 ప్రపంచకప్ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. ఈ మెగా టోర్నీకి ముందు రెండు వామప్ మ్యాచ్‌లు ఆడిన భారత్ ఒకటి గెలిచి మరొకటి ఓడింది. ఇంగ్లండ్‌తో వామప్ మ్యాచ్ పరాజయం అనంతరం మీడియాతో మాట్లాడిన హర్మన్‌ప్రీత్ కౌర్.. ఈ మ్యాచ్‌లు మెగా టోర్నీ ప్రారంభానికి ముందు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చాయని తెలిపింది. 'ఈ రెండు ప్రాక్టీస్ గేమ్స్ మాకు మంచి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చాయి. ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ఓడిపోయినప్పటికీ.. రిచా ఘోష్ బ్యాటింగ్ మాకు పెద్ద సానుకూల అంశం. క్రీజులో నిలబడితే ఎప్పుడైనా మ్యాచ్‌ను మలుపు తిప్పగలమనే నమ్మకం మాకు కలిగింది. కీలకమైన భాగస్వామ్యాలను నెలకొల్పకపోవడంతోనే ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ఓటమిపాలయ్యాం. టీ20 క్రికెట్‌లో మిడిల్ ఓవర్లలో భాగస్వామ్యాలు చాలా కీలకం. అవి మాకు దక్కలేదు. కానీ రిచా అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. మెగా టోర్నీకి ముందు జట్టులోని ప్రతీ ప్లేయర్‌కు అవకాశాలు కల్పించడంపై మా మేనేజ్‌మెంట్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. అందరికి తగినన్ని అవకాశాలు వచ్చాయి. టోర్నీలో తొలి మ్యాచ్ నాటికే ఇక్కడి పరిస్థితులపై అవగాహన తెచ్చుకోవడం చాలా కీలకం. తొలి మ్యాచ్‌లోనే పాకిస్థాన్‌ను ఢీకొట్టబోతున్నాం. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఆసక్తిగా చూస్తారనడంలో సందేహం లేదు. బర్మింగ్‌హామ్ మైదానానికి కూడా పెద్ద ఎత్తున వస్తారని భావిస్తున్నా. ప్రేక్షకుల కోలాహలంతో స్టేడియం హోరెత్తిపోతుంది. మేం కూడా మ్యాచ్ కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నాం. నిర్భయంగా ఆడేందుకు ప్రయత్నిస్తాం. దూకుడును కొనసాగించి విజయం సాధిస్తాం.'అని హర్మన్ ప్రీత్ కౌర్ తెలిపింది. పాకిస్థాన్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ జట్లతో భారత్ గ్రూప్-ఏలో ఉంది. మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత్ ఇప్పటి వరకు టైటిల్ గెలవలేదు. 2020లో ఫైనల్ చేరుకున్నప్పటికీ ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైంది. తాజా ఎడిషన్ అతిపెద్ద టోర్నీగా నిలవనుంది. ఇందులో తొలిసారిగా 12 జట్లు పోటీపడుతున్నాయి. ఆతిథ్య దేశం ఇంగ్లండ్‌తో పాటు, భారత్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, శ్రీలంక, వెస్టిండీస్, న్యూజిలాండ్ జట్లు నేరుగా అర్హత సాధించాయి. బంగ్లాదేశ్, స్కాట్లాండ్, ఐర్లాండ్, నెదర్లాండ్స్ జట్లు క్వాలిఫయర్ల ద్వారా ఈ టోర్నీకి ఎంపికయ్యాయి. ఈ టోర్నీలో మొత్తం 33 మ్యాచ్‌లు ఏడు వేదికల్లో జరగనున్నాయి. జూన్ 30, జూలై 2న సెమీ-ఫైనల్స్, జూలై 5న లార్డ్స్‌లో ఫైనల్ జరగనుంది.

# ఆసియా గేమ్స్‌కు రంగం సిద్ధం..



ఆసియా క్రీడలు 2026 వేదికగా మరోసారి భారత్, పాకిస్తాన్ మధ్య క్రికెట్ సమరానికి తెరలేవనుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నీ కోసం పాకిస్తాన్ క్రికెట్ బోర్డు సరికొత్త యువ జట్టును ప్రకటించింది. సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతినిస్తూ సాహిబ్జాదా ఫర్హాన్ సారథ్యంలో ఎంపిక చేసిన ఈ యువ జట్టులో భారత్‌కు ముప్పుగా మారే ముగ్గురు ప్రమాదకర ఆటగాళ్లు ఉన్నారు. భారత బౌలర్లకు మొదటి సవాల్ విసిరే ఆటగాడు పాకిస్తాన్ సరికొత్త కెప్టెన్ సాహిబ్జాదా ఫర్హాన్. ఈ ఓపెనింగ్ బ్యాటర్ ప్రస్తుత ఏడాదిలో అత్యద్భుతమైన ఫామ్‌లో కొనసాగుతున్నాడు. గత పొట్టి ప్రపంచకప్‌లో పాకిస్తాన్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచిన ఫర్హాన్‌కు, భారత జట్టుపై అద్భుతమైన రికార్డు ఉంది. భారత్‌తో జరిగిన గత నాలుగు మ్యాచ్‌లలో ఇతడు దాదాపు 39 సగటుతో 155 పరుగులు సాధించాడు. ముఖ్యంగా ఆసియా కప్ 2025లో గ్రూప్ దశ నుంచి ఫైనల్ వరకు వరుసగా 40, 58, 57 పరుగులతో భారత బౌలింగ్‌ను చీల్చిచెండాడాడు. ప్రస్తుత సంవత్సరంలో కేవలం 11 మ్యాచ్‌లలోనే దాదాపు 50 సగటుతో, 155 పైగా స్ట్రైక్ రేట్‌తో 448 పరుగులు చేసి భీకరమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇన్నింగ్స్ ఆరంభంలోనే వేగంగా పరుగులు రాబట్టే ఇతడిని త్వరగా అవుట్ చేయడం భారత జట్టుకు ఎంతో కీలకం. పాకిస్తాన్ బౌలింగ్ విభాగంలో భారత్‌ను విపరీతంగా కలవరపెట్టే మరో పేరు సుఫియాన్ ముఖీమ్. ఈ 24 ఏళ్ల ఎడమచేతి రిస్ట్ స్పిన్నర్ తన విభిన్నమైన బౌలింగ్ శైలితో బ్యాటర్లను తికమక పెట్టడంలో దిట్ట. ఇతడి బౌలింగ్‌లో గూగ్లీలను, వైవిధ్యాలను కనిపెట్టడం ఏమాత్రం సులువు కాదు. ముఖ్యంగా ఇన్నింగ్స్ మధ్య ఓవర్లలో తిలక్ వర్మ, శ్రేయస్ అయ్యర్ వంటి భారత మిడిలార్డర్ బ్యాటర్లు ఈ స్పిన్నర్ పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఇటీవల ముగిసిన పాకిస్తాన్ సూపర్ లీగ్ (గాూ 2026) టోర్నీలో కేవలం 11 ఇన్నింగ్స్‌ల్లోనే 22 వికెట్లు పడగొట్టి ఇతడు సంచలనం సృష్టించాడు. కేవలం 7.20 ఎకానమీతో పరుగులు నియంత్రిస్తూ వికెట్లు తీయడం ఇతని ప్రత్యేకత. కేవలం 21 ఏళ్ల వయసులోనే పాకిస్తాన్ క్రికెట్‌లో అత్యంత ప్రభావవంతమైన ఆల్‌రౌండర్‌గా ఎదిగాడు అరాఫత్ మిన్హాస్. ఎడమచేతి వాటం బ్యాటింగ్‌తో ఇన్నింగ్స్‌ను చక్కదిద్దడంతో పాటు అవసరమైనప్పుడు వేగంగా పరుగులు సాధించగల సామర్థ్యం ఇతని సొంతం. అలాగే బంతితోనూ ఎడమచేతి స్పిన్‌తో పరుగులను అడ్డుకోగలడు. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో కేవలం 3 ఇన్నింగ్స్‌ల్లోనే 7 వికెట్లు పడగొట్టి కంగారూలను కట్టడి చేశాడు. ఆ సిరీస్‌లోని ఒక మ్యాచ్‌లో 32 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు తీసి తన కెరీర్ బెస్ట్ ప్రదర్శన నమోదు చేశాడు. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ రాణించగల ఇతని బహుముఖ ప్రజ్ఞ భారత జట్టుకు ఖచ్చితంగా ముప్పే.

# ఇరుముడితో అదృష్టం వెతుక్కుంటున్న భవానీ శంకర్



న్యూస్ ప్రజెంటర్ నుండి హీరోయిన్‌గా ఛేంజైన చెన్నై పొన్ను ప్రియా భవానీ శంకర్ అనతికాలంలోనే యా÷-టకెస్రగా ఐడెంటిటీని దక్కించుకుంది. సపోర్టింగ్ రోల్స్ చేసుకుంటూ.. సెల్ఫ్ మేడ్ హీరోయిన్‌గా మేకోవర్ అయ్యింది. కోలీవుడ్‌లో ప్రూవ్ చేసుకున్న ఈ బ్యూటీ.. టాలీవుడ్‌లో మాత్రం సక్సెస్ కోసం స్ట్రగుల్ ఫేస్ చేస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు చేసిన త్రీ మూవీస్ ప్లాప్సే. సంతోష్ శోభన్ హీరోగా తెరకెక్కిన కళ్యాణం కమనీయంతో టాలీవుడ్ తెరంగేట్రం చేసింది ప్రియా భవానీ శంకర్. కానీ ఈ సినిమా వచ్చి పోయిన విషయం తెలియదు ఆడియన్స్‌కు. కానీ దూత వెబ్ సిరీతో చేరువైంది. ఇందులో నాగ చైతన్య భార్యగా కరెప్టెడ్ జర్నలిస్ట్‌గా నటించింది. ఈ సిరీస్.. గోపీచంద్‌తో భీమ, సత్య దేవ్ జీబ్రాలో నటించే తెచ్చిపెట్టింది కానీ, ఈరెండు బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడటంతో టీటౌన్‌లో అవకాశాలు తగ్గాయి. కోలీవుడ్ ఆఫర్స్‌తో కాలం నెట్టుకొస్తున్న ప్రియాకు.. మరొక ఛాన్స్ ఇస్తోంది టాలీవుడ్ . శివ నిర్వాణ- రవితేజ కాంబోలో తెరకెక్కుతోన్న ఇరుముడిలో నటిస్తోంది. రవితేజకు భార్యగా కావేరి పాత్రలో కనిపించబోతుంది. ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఫిల్మ్. షూటింగ్ కంప్లీట్ కావడంతో సెట్స్‌లోని పిక్స్ సోషల్ మీడియాలో పంచుకుంది ప్రియ. అలాగే దూత సీక్వెల్‌లోనూ కంటిన్యూ కాబోతుంది. రీసెంట్లీ ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కింది. ప్రియా ఎ÷-లాప్స్ పట్టించుకోకుండా టాలీవుడ్ ఆఫర్స్ ఇస్తోంది.. మరీ మేడమ్ వాటిని సద్వినియోగం చేసుకుంటుందో లేదో.

# బాలయ్య కొత్త చిత్రం..ఎన్బీకె 111 టీజర్




గాడ్ ఆఫ్ మాసెస్.. ఈ ట్యాగ్ కి అర్హత ఉన్న ఏకైక టాలీవుడ్ నటుడు నందమూరి నటసింహం బాలకృష్ణ మాత్రమే. అసలు మాస్ అంటే బాలయ్య.. బాలయ్య అంటే మాస్. టాలీవుడ్ మాస్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్ బాలయ్య. దాదాపు మూడు దశాబ్దాల క్రితమే మాస్ సినిమా అంటే ఎలా ఉంటుందో.. ముద్దుల మావయ్యతో మాస్ హిట్ అందుకున్న బాలయ్య, లారీ డ్రైవర్ తో మాస్ కి పూనకాలు తెప్పించి సమరసింహారెడ్డితో ట్రెండ్ సెట్టర్ మారి గాడ్ ఆఫ్ మాస్ గా మారారు. అప్పటి నుంచి బాలయ్యలోని మాస్ హీరో ఆడియెన్స్‌ను అలరిస్తునే ఉన్నాడు. దర్శకులు బాలయ్య కోసం రాసుకున్న మాస్ కథలు ఎన్నెన్నో. అయితే కొందరు హీరోలకు మాస్ అంటే ఒక లిమిట్ ఉంటుంది. మాస్ సినిమాలు ఇక చాలు బాబు అనేలా ఉంటుంది. కానీ బాలయ్య విషయంలో అలా కాదు. ఇంతకంటే మాస్ ఏం చూపిస్తారులే అనుకునేలోపే.. మాస్ కా బాప్ లాంటి సినిమా చేయడం బాలయ్య స్టైల్. సింహా, లెజెండ్, అఖండ లాంటి సినిమాల్లో బాలయ్యలోని కొత్త మాస్ హీరోని చూపించాడు బోయపాటి. మరి ఇంతకంటే మాస్ ఇంకేం ఉంటుంది అనుకుంటే.. వీరసింహారెడ్డిలో బాలయ్య చేసిన మాస్ తాండవానికి థియేటర్లు దద్దరిల్లిపోయాయి. ఇక డాకు మహారాజ్ అయితే నెక్స్ట్ లెవల్ ఆఫ్ మాస్ మూవీ అని చెప్పడంలో ఎలాంటి డౌట్స్ అక్కర్లేదు. డేకేడ్ బెస్ట్ ఇంటర్వెల్ బ్యాంగ్ అంటే ఇప్పటికి దాకు మహారాజ్ అనే చెప్పాలి. ఇక బాలయ్య వింటేజ్ మాస్ మొత్తం చూపించారులే అనుకునే టైమ్ లో బాలయ్య మాస్ దాహం మాత్రం ఇప్పట్లో తీరేది కాదని సరికొత్త మాస్ ని పరిచయం చేసాడు దర్శకుడు గోపిచంద్ మలినేని. లేటెస్ట్‌గా వచ్చిన ఎన్బీకె 111 టీజర్ చూస్తే.. ఈ విషయం అర్థమవుతుంది. ఈసారి వింటేజ్ బాలయ్యను కాకుండా.. న్యూ ఏజ్ బాలయ్యను చూపించాడు. ఈ టీజర్ చూస్తే.. స్టైలిష్ లుక్‌తో బాలకృష్ణ మాస్‌ను 'జెన్-జీ' ట్రెండ్‌కు తగ్గట్టుగా ప్రెజెంట్ చేయబోతున్నాడు గోపీచంద్. దానికి తోడు.. బాలయ్య అంటే ఊగిపోయే తమన్, మరోసారి తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో పూనకాలు తెప్పించాడు. ఏదేమైనా.. గాడ్ ఆఫ్ మాసెస్ అంటే ఆ మాత్రం ఉంటది మరి!

# మరో లవ్ స్టోరీ దివానా




హర్షిత్, స్నేహ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'దీవాన' శ్రీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈసినిమా జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. 'చచ్చేంత ప్రేమ లేకపోతే అది లవ్వే కాదు..', 'ఎంతగొప్ప లవ్‌స్టోరీ అయినా..వన్‌సైడ్ లవ్‌తోనే మొదలవుతుంది' అనే డైలాగులు యూత్‌కు కనెక్ట్ అయ్యేలా ఉన్నాయి.

---

# సింగీతం.. దర్శక భీష్మాచార్యులు

## సింగ్ గీతం విజయం సాధించాలన్న చిరంజీవి



తెలుగు సినిమా పరిశ్రమకు సింగీతం శ్రీనివాసరావు భీష్మాచార్యుడని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. 94 ఏళ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు ప్రయోగాత్మకంగా తెరకెక్కించిన చిత్రం 'సింగ్ గీతం' . నాగ్ అశ్విన్ నిర్మాతగా వ్యవహరించారు. జూన్ 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌కు శుభాకాంక్షలు చెబుతూ చిరంజీవి పోస్ట్ పెట్టారు. సింగీతం శ్రీనివాసరావు.. తెలుగు సినిమా పరిశ్రమకు ఆస్తి, ఒక నిధి. దర్శకుడిగా ఎన్నో విజయవంతమైన చిత్రాలు అందించడమే కాకుండా, ఎంతోమంది కళాకారులకు అవకాశాలు కల్పించి వారి జీవితాలకు మార్గదర్శకుడయ్యారు. అలాంటి మహోన్నత వ్యక్తి దర్శకత్వంలో రూపొందిన 'సింగ్ గీతం' ఈనెల 12న విడుదల కానుంది. ఇది ఇండియన్ సినిమాలో మరొక మైలురాయిగా నిలవాలని, పెద్ద విజయం సాధించాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అలాగే ఇలాంటి పెద్దలను గౌరవిస్తూ, వారి అనుభవాన్ని కొత్తతరానికి అందించే ఆలోచనతో ఈ చిత్రాన్ని నిర్మించిన నిర్మాత నాగ్ అశ్విన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఒకవైపు ఆనాటితరానికి ప్రతినిధిగా నిలిచిన సింగీతం మరోవైపు ఈతరం ఆలోచనలను ప్రతిబింబించే నాగ్ అశ్విన్.. వీరి కాంబో ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. అలాగే ఈ చిత్రానికి, నాకెంతో ఇష్టమైన దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించడం మరింత ఉత్సాహాన్ని కలగజేస్తుంది' అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇందులోభాగమైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అయాన్, అహల్య, శాలిని ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రం 'సింగ్‌గీతం'. ఇది ఓ గ్రామంలోని ప్రజలకు ఎదురైన వింత సమస్య చుట్టూ తిరిగే కథ. కొన్ని అనూహ్య పరిణామాల తర్వాత ఆ ఊరి వాసుల సాధారణ మాటలన్నీ పాటలుగా మారిపోతాయి. ఈ నేపథ్యంలో ఆ గ్రామస్థుల గందరగోళాన్ని.. తమ వింత పరిస్థితికి సమాధానం వెతికే ప్రయత్నాల్ని ఇందులో వినోదాత్మకంగా ఆవిష్కరించారు. ఇలాంటి సీనియర్ దర్శకులను గౌరవిస్తూ, వారి అపారమైన అనుభవాన్ని కొత్త తరానికి అందించాలనే అద్భుతమైన ఆలోచనతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్ నిర్మాత నాగ్ అశ్విన్‌ను చిరంజీవి ప్రత్యేకంగా అభినందించారు.

# దురంధర్ బాగా నచ్చింది : పవన్ కళ్యాణ్



ఈ మధ్య కాలంలో ఇండస్ట్రీలో సూపర్ హిట్ అందుకున్న చిత్రం 'ధురంధర్'పై ఇప్పటికే సినీ ప్రముఖులు ప్రశంసలు కురిపించగా.. తాజాగా దీని ఫ్యాన్స్ లిస్ట్‌లో అగ్ర కథానాయకుడు పవన్ చేరారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన 'ధురంధర్', 'బారాముల్లా' చిత్రాల గురించి మాట్లాడారు. 'ధురంధర్' మొదటి భాగం తనకు నచ్చిందని పవన్ చెప్పారు. కథను చాలా ధైర్యంగా చూపించారని అన్నారు. దర్శకుడు ఇలాంటి గొప్ప కథను తెరకెక్కించిన విధానం ఆకట్టుకుందన్నారు. ముఖ్యంగా మేకింగ్ స్టైల్ బాగుందని ప్రశంసించారు. తాను బిజీగా ఉండడం వల్ల 'ధురంధర్ 2' చూడలేకపోయినట్లు వెల్లడించారు. ఇక తనకు హారర్ జానర్ సినిమాలంటే ఇష్టమని తెలిపిన పవన్ 'బారాముల్లా' గురించి ప్రస్తావించారు. 1980ల చివర్లో తాను షూటింగ్‌ల కోసం శ్రీనగర్ వెళ్లిన రోజులను గుర్తుచేసుకున్నారు. 'నాకు హారర్ సినిమాలు చూడడం అంటే ఆసక్తి. అవి మన మనసును కథలో పూర్తిగా లీనం చేస్తాయి. నాకు నిద్ర రానప్పుడు ఏదైనా హారర్ సినిమా చూస్తాను. కశ్మీర్ నేపథ్యంలో తెరకెక్కిన 'బారాముల్లా' నాకు పాత జ్ఞాపకాలను గుర్తుచేసింది.

# కళ్ళు చెదిరే గెటప్ లో ఐశ్వర్య లేటెస్ట్ లుక్!



స్వర్గీయ నటులు రాజేష్ కూతురుగా సినీ ఇండస్ట్రీ లోకి చైల్డ్ ఆర్టిస్ట్ గా అడుగుపెట్టింది ఐశ్వర్య రాజేష్. ముద్దు ముద్దు మాటలతో రాజేంద్రప్రసాద్ రాంబంటు సినిమాలో తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. తమిళంలో ఎక్కువగా సినిమాలు చేస్తూ హీరోయిన్గా స్థిరపడింది. ఇక తెలుగులో మళ్ళీ అదే రాజేంద్రప్రసాద్ లీడ్ రోల్ పోషించిన కౌసల్య కృష్ణమూర్తి సినిమా ద్వారా నటిగా తెలుగు తెరకు పరిచయమైన ఈమె..ఆ తర్వాత వరల్డ్ ఫేమస్ లవర్ , టక్ జగదీష్ అంటూ పలు చిత్రాలు చేసి తెలుగు ప్రేక్షకులను పలకరించింది.గత ఏడాది అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్ సరసన భాగ్యం పాత్రలో సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమా చేసి అదరగొట్టేసింది. ఈ పాత్రకు ఐశ్వర్య తప్ప మరొకరు న్యాయం చేయలేరు అనే రేంజ్ లో నటించి అందరి దృష్టిని ఆకట్టుకుంది ఐశ్వర్య. ఈ సినిమాతో ఇండస్ట్రీ హిట్ ను తన ఖాతాలో వేసుకున్న ఈమె ఈ సినిమా తర్వాత వరుసగా అవకాశాలు అందుకుంటుందని అందరూ అనుకున్నారు. కానీ ఆ సమయంలో అనుకున్నంత స్థాయిలో అవకాశాలు లభించలేదు. దాంతో షాపింగ్ మాల్స్ ఓపెనింగ్ కి వెళ్తూ సందడి చేసిన ఐశ్వర్య రాజేష్.. ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా మారిందిఇకపోతే ప్రస్తుతం ఈమె పలు భాషా చిత్రాలలో నటిస్తూ బిజీగా ఉన్నప్పటికీ.. మరొకవైపు సోషల్ మీడియాలో సందడి చేస్తోంది. వాస్తవానికి ఐశ్వర్య రాజేష్ నటిగానే కాకుండా తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాషన్ సెన్స్ ను కూడా కలిగి ఉంది. ట్రెడిషనల్ డ్రెస్ ల నుండి వెస్ట్రన్ స్టైల్ వరకు అన్నింటిలో కూడా తనదైన శైలిని ప్రదర్శిస్తూ అందరి దృష్టిని ఆకట్టుకుంటున్న ఐశ్వర్య ఒకవైపు సాంప్రదాయంగా పట్టు చీరలు, అందమైన లెహంగాలు, మోడ్రన్ డిజైనర్ శారీలలో ఆకర్షణీయంగా కనిపిస్తూ.. ట్రెడిషనల్ వేర్ లో కూడా పర్ఫెక్ట్ నిరూపించుకుంటోంది. సాంప్రదాయంగానే కాదు బోర్డ్ రూమ్ మీటింగ్స్ లేదా రెడ్ కార్పెట్ ఈవెంట్ల కోసం తరచుగా మెరూన్ లేదా ఇతర డార్క్ కలర్ వెస్ట్ కోట్ అండ్ ట్రౌజర్ సెట్లను ధరిస్తూ ప్రేక్షకులను మెస్మరైజ్ చేసే ఈమె తాజాగా మరో ఔట్ఫిట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

# దర్శకుడి ఆరోపణలపై స్పందించిన నటి వరలక్ష్మీ

## అవసరమైనప్పుడల్లా తాను అందుబాటులో ఉన్ననన్న వరలక్ష్మి



తనపై దర్శకుడు సంజీవ్ మేగోటి చేసిన ఆరోపణలను నటి వరలక్ష్మీ శరత్‌కుమార్ తిప్పికొట్టారు. ఆయన దర్శకత్వంలో ఆమె నటించిన 'పోలీస్ కంప్లైంట్' చిత్రం జూన్ 12న విడుదలవుతోంది. ఈ సినిమా ప్రమోషన్స్ కు వరలక్ష్మి సహకరించలేదని, డబ్బులు తీసుకొని కూడా ఇంటర్వ్యూలు ఇవ్వకపోవడం వల్ల భారీ నష్టం వాటిల్లిందని దర్శకుడు ఇటీవల ఆరోపించారు.

ఈ వివాదంపై వరలక్ష్మి స్పందిస్తూ... చిత్ర బృందానికి అవసరమైనప్పుడల్లా తాను అందుబాటులోనే ఉన్నానని, సినిమాకు సంబంధించిన వేడుకల్లో పాల్గొన్నానని స్పష్టం చేశారు. వేదికపై దర్శకుడు ఏం మాట్లాడారో తనకు పూర్తిగా తెలియదన్నారు. కొన్ని విషయాల్లో తనకంటూ సొంత అభిప్రాయాలు ఉంటాయని, అందుకే చిత్రబృందం చేస్తున్న ఆరోపణల గురించి బహిరంగంగా చర్చించి వివాదాన్ని పెద్దది చేయడం ఇష్టం లేదని తెలిపారు. తాను అందరిలా ఆరోపణలు చేయలేనని పేర్కొన్నారు. తన పని తాను చూసుకుంటూ ముందుకు వెళతానని ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన నోట్ ద్వారా స్పష్టం చేస్తూ ఈ వివాదానికి చెక్ పెట్టే ప్రయత్నం చేశారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com